17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
సోమవారం | 11 డిసెంబరు 2023 | పేజీలు 10



అర్హత లేకపోయినా జిల్లా విద్యాశాఖ అధికారిగా కొనసాగేందుకు రాష్ట్రస్థాయి అధికారుల సహకారంతో ఆ ఏడి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ పైకి మాత్రం తనకు అదనపు బాధ్యతలు వద్దు అని ప్రచారం చేస్తూ.... లోలోపల మాత్రం ఆ పోస్టులో తానే కొనసాగేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు.

# అర్హత లేకపోయినా నేనే అధికారిని!!




## విధి నిర్వహణలోనూ ఆ అధికారిపై రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఆగ్రహం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**
అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న యం.సాయి రాంకు ఆగస్టు మూడో వారంలో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన మెడికల్ లీవ్లోఉన్నారు. అయితే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ ఏడికి జిల్లా అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ కమీషనర్ ఆగస్టు నాలుగోవారంలో ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ ఏడి అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ అదనపు బాధ్యతలు తనకు వద్దు అని తనను కలవడానికి వచ్చే ఉద్యోగులు, టీచర్లతో పైపైకి చెబుతున్నట్లు సమాచారం.

**లోలోపల తీవ్రప్రయత్నం...**
కానీ జిల్లా విద్యాశాఖ అధికారిగా తానే కొనసాగేందుకు లోలోపల తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. అయితే ఇటీవల ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఆ ఏడికి అదనంగాఅప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడంలేదని గుర్తించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

02 పేజీలో

మిగతా 4



## ఘనంగా శ్రీభక్త కనకదాసు విగ్రహావిష్కరణ

- ఐకమత్యం, చదువే కురుబల అభివృద్ధికి ఆయుధం
- విగ్రహావిష్కరణలో పాల్గొన్న మాలగుండ్ల, గోరంట్ల మాధవ్, బికె పార్థసారథి, కేటి శ్రీధర్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ భక్త కనకదాసు విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. శ్రీ భక్త కనకదాసు సేవా సంఘ ఆధ్వర్యంలో ఈ ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాలగుం డ్ల శంకర్నారాయణ, ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేటీ శ్రీధర్తో పాటు కురుబ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలుత బాలికల ఉన్నత పాఠశాల నుండి మహిళలు జ్యోతుల తో ఊరేగింపుగా రాగా గురువయ్యలు సాంప్రదాయ కార్యక్రమాన్ని నిర్వహిస్తు మండల కాంప్లెక్సు వరకు ఈ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన భక్తకనకదాసు విగ్రహాన్ని

03

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహణపై బీజేపీ నాయకుల మండిపాటు



కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజలకు తెలపడంలో అధికారులు విఫలం

డిజిటల్ వెహికల్ లేదంటూ తప్పుడు సమాధానం ..

ఏ.ఏం.సి అధికారులు తీరుపై మండిపడ్డ బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జి.లలిత్ కుమార్



**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:**
మా ట్యాగ్ లైన్ “అవినీతికి అడ్డు లేదు.. అభివృద్ధికి చోటు లేదు” అంటూ దూకుడుగా దూసుకుపోతున్న ఏ.ఏం.సి అధికారులకు ఆదివారం కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం సమావేశంలో బీజేపీ నాయకులు అడ్డు తగిలి కడిగిపారేశారు... కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం ఏంటని మీరు సమావేశం నడుపుతున్న తీరు ఎలా ఉంది అంటూ సమావేశం మధ్యలో అధికారులకు

ఏమి చేసినా చెల్లుతుంది అనుకున్నారో ఏమో మన ఏ.ఏం.సి అధికారులు.. నగర పాలక సంస్థలో ఏలా చేసిన అడిగేవారు లేరు .. బ్లీచింగ్ అని చెప్పి శుద్ధ పిండి చల్లుతారు.. కౌన్సిల్ సమావేశం భోజనం ఖర్చు లక్షల్లో బిల్లు మంజూరు చేస్తారు.. 10 అడుగులు చెట్లు నాటుతున్నామని బిల్లులు చూపి అక్కడ కనీసం 2 అడుగులు చెట్లు కూడా ఉండవు.. కార్మికుల పరికరాలు పరక వద్ద నుంచి గడ్డ పార వరకు ఏదీ వదలం అని అన్నింటా దోచేస్తున్నారు. పత్రికల్లో , టీవీల్లో ఎన్ని వార్తలు వచ్చిన వారు పట్టించుకునేది లేదు .. ఎవరు ఏమనుకున్నా పరవాలేదు.

04 పేజీలో

## ప్రకృతిని పరిరక్షించుకోకపోతే... మానవాళికి ముప్పు తప్పదు

కుందుర్పిలో నిర్వహించిన వాతావరణ సదస్సులో ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి హెచ్చరిక

## నాలుగున్నరేళ్లలో ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చెయ్

ప్రకాష్ రెడ్డిపై మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు

04



కనీసం భూసేకరణ చేయలేని అసమర్థ ఎమ్మెల్యేవి

రాంపురంలో భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

రాప్తాడు నియోజకవర్గంలో ఈ నాలుగేన్నరేళ్లలో ప్రాజెక్టులు ఏం నిర్మించావో... ఎంత ఖర్చు చేశావో శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం ఉందా అంటూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత సవాల్ విసిరారు.

కనగానపల్లి మండలంలోని రాంపురం గ్రామంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి సునీతకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఆమె స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్తూ టీడీపీ మ్యానిఫెస్టోకి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. అందులో ఉన్న పథకాల గురించి వివరించారు. టీడీపీ అధికారంలోక వచ్చాక..

## దేగల కృష్ణమూర్తికి ఘన సన్మానం



శింగనమల మేజర్ న్యూస్ : రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శిగా నూతంగా ఎన్నికైన దేగల కృష్ణమూర్తి కి అనంతపురం లోని ఆయన నివాసంలో తెలుగుదేశం నాయకులు అభిమానులు గజమాల శాలువాతో ఘనంగా సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి అరుగుల రాజు, కోర్రపాడు యుగంధర్ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నరేంద్ర కుమార్ యాదవ్, జిల్లా బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శికొయ్యగురా పెద్దన్న ,జిల్లా తెలుగు యువత కార్యదర్శి వడ్డే రామకృష్ణ, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## బంగారు పతకం సాధించిన ఎం.నితీష్ సాయి




అనంతపురం, మేజర్ న్యూస్ : ఓపెన్ నేషనల్ టైక్వాయిడ్ పోటీలు బెంగళూరు పట్టణం నందు జిసిఆర్ ఫంక్షన్లో నిర్వహించారు. అందులో గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణానికి చెందిన ఎం నితీష్ సాయి సబ్ జూనియర్ విభాగంలో 20 కేజీల వైటింగ్ కేటగిరిలో బంగారం పథకం సాధించారు. నాకౌట్ ప్లేయర్గా టోర్నమెంట్ మొత్తం అత్యంత ప్రతిభ కనబరిచారు. ఆర్గనైజర్ సెక్రెటరీ పెంచలయ్య తెలియజేశారు. అనంతరం ఎం నితిన్ సాయి తల్లిదండ్రుల సంతోషం వ్యక్తం చేశారు. ఎం ఓబులేష్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో మా కుమారుడు బంగారు పతకం సాధించారంటే దీనికి కారణం ఎంతో కష్టపడి మా అబ్బాయి కొచ్, ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కలిసికట్టుగా ముందుకెళ్లాలి



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణ ంలో, శ్రీకృష్ణదేవరాయలు వంశస్థులు కలిసి ఆదివారం వనభోజన కార్యక్రమం చేపట్టిన సంగతి అందరికీ తెలిసినదే గుత్తి బలిజ సంఘం ఆహ్వానం మేరకు ఆదివారం పామిడి పట్టణం నుండి బలిజ సంఘం సోదరులు వనభోజన కార్యక్రమానికి హాజరయ్యారు అనంత రం సంఘం నాయకులు మాట్లాడుతూ మన రాష్ట్రంలో అందరికంటే మన శ్రీకృష్ణదేవరాయల సోదరులే అధిక సంఖ్యలో ఉన్నారు కానీ మనం ఒకరిలో ఒకరు లేకున్న ఉన్నాము. కనుక వేరే సామాజిక వర్గాలు అన్నింటిలోనూ ముందుంటు న్నాయి. ఏ వ్యాపారం చేయాలన్న చెప్పులు షాపు నుండి కోట్ల రూపాయలు వ్యాపారాలు చేసిన ప్రతి వృత్తిలో మనమే ఉన్నాము కానీ మనం ఒకరికొకరికి సహాయం చేసుకోకుండా కేవలం అవసరం ఉన్నప్పుడు మాత్రమే మాట్లాడుకుంటు న్నాము ఇప్పుడు అలా కాకుండా గతాన్ని వదిలేసి కలిసికట్టుగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'బాబు షూరిటి- భవిష్యత్ కు గ్యారెంటీ' టెలిగ్రామ్ బాట్ ను వేగవంతం చేయండి : మాజీ ఎమ్మెల్యే బికే పార్థసారథి

గోరంట్ల, మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదే శాల మేరకు పెనుకొండ నియోజక వర్గంలో వేగవంతంగా నిర్వహిస్తున్న బాబు షూరిటి- భవిష్యత్ కు గ్యారెంటీ టెలిగ్రామ్ బాట్ లో నమోదు కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలంలోని క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు పార్టీ నాయకులు వేగవంతం చేయాలనీ మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి స్వగృహంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహులు, శశి భూషణ్ పటేల్, నీలకంఠారెడ్డి, సాయి కళ్యాణ్, మాజీ సర్పంచ్ తిరుపాల్, వెంకట రెడ్డి, మనోహర్, ఉమర్ ఖాన్, మనిశేఖర్ రెడ్డి, హరి, రంగప్ప, భరత్, రంగనాథం, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండలం సనప గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ బోయగంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళుతూ ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం సోషల్ మీడియా అధ్యక్షుడు బాల ఉజ్జనప్ప ,సనప బూతు కన్వీనర్ పరందామ బూతు కన్వీనర్ రాజా ,యూనిట్ ఇంచార్జ్ రంగనాథరెడ్డి ,మాజీ డీలర్ పోతలయ్య, రజినీకాంత్, సనప గ్రామకం అధ్యక్షుడు హరి కుమార్ తలారి నాగరాజు, సనప నాగన్న, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వడ్డే నాగేంద్ర, తెలుగు ప్రధాన కార్యదర్శి పూజారి సుధాకర్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య ,మదిగుబ్బ లక్ష్మీనారాయణ, సనప గోవిందు, డిష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడపత్రి రూరల్ మండల పరిధిలోని చల్లవారిపల్లె, దిగువపల్లి గ్రామంనందు వికాసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు కర్నూలు జిల్లా ఇన్చార్జి అయిన శ్రీ జంగం రెడ్డి అంకాల్ రెడ్డి హాజరు కావడం జరిగింది. మరియు తాడపత్రి మండల ఎంపీడీవో రంగారావు, ఈ.ఓ.ఆర్.డి జిలాన్ భాష ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బలహీనవర్గాల గిరిజన సమూహాల అభివృద్ధి లక్ష్యంగా గిరిజన యోధుడైన బిర్సా ముండా జయంతి పురస్కరించుకొని యాత్ర మొదలుపెటి గ్రామ స్వరాజ్యం కోసం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా సంక్షేమాన్ని నాలుగు అమృత్ పిల్లర్స్ గా పరిగణించడం జరిగింది.నారీ శక్తి, యువశక్తి, వ్యవసాయదారులు, పేదలు ఈ నాలుగు వర్గాల వారు దేశంలో అభివృద్ధి చెందాలని మన ప్రియతమ ప్రధానినరేంద్ర మోడీ భావించడం జరిగింది.మోడీకి గ్యారెంటీ వాహనం ప్రారంభంలో నరేంద్ర మోడీ రెండు ఆవిష్కరణలు చేశారు అన్నారు.వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీని మహిళా డ్వాక్రా సంఘాలకు అందించనున్నారు. జన ఔషధ కేంద్రాలను 25 వేలకు పెంచనున్నారు. నరేంద్ర మోడీ లక్ష్యంతో 2 రెండు లక్షల 70 వేల గ్రామాలలో మోడీ గ్యారెంటీ వాహనం ప్రయాణం చేయనుంది అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మోడీ సందేశం ఇవ్వడం మరియు వారి సూచనలను పరిగణలోకి తీసుకొని అభివృద్ధిని అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడం అంత్యోదయ లక్ష్యాన్ని నెరవేర్చడంలో ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాంబాబు మండల ప్రధాన కార్యదర్శి బివి శేష నంద రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి అమర్నాథ్ బాబు మరియు జిల్లాఓబీసీ మోర్చా నాయకులు సంజీవ, రాధాకృష్ణ చల్లవారిపల్లె గ్రామ సర్పంచ్ మరియు దిగువపల్లి సర్పంచు మరియు వివిధ ప్రభుత్వ శాఖా పరమైన అధికారులు గ్రామ ప్రజలు హాజరు కావడం జరిగింది.

### అర్హత లేకపోయినా

# నేనే అధికారిని!!

మొదటి పేజీ తరువాయి

నీకు చేతకానప్పుడు ఆ పోస్టు ఎందుకు తీసుకున్నావని మొహం మీదనే అన్నారు. అయితే అప్పుడు విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ఎంఈవోలు, ఒక పిఎసెచ్ఎంలపై ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్ ఫ్రేమ్ చేశారు. మరో ఇద్దరు టీచర్లను సస్పెండ్ చేశారు. అయితే ఓ ప్రజా ప్రతినిధి ఒత్తిడితో ఆ ఇద్దరు టీచర్ల సస్పెన్షన్ ను రెండు రోజుల్లోనే ఎత్తివేశారు. దీనిని ఆ ఏడి దీనిని అసరాగా చేసుకొని కొన్ని ఉపాధ్యాయ సంఘాల ద్వారా కొందరు ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్ళి తాను ఆ పోస్టులో కొనసాగాడానికి సహకరించాలని కోరి లెటర్లు కూడా ఇప్పించుకొని ఆ శాఖ ఉన్నతాధికారులకు పంపించినట్లు పలువురు విద్యాశాఖ ఉద్యోగులు, టీచర్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా ఆ ఏడి ఆ శాఖ రాష్ట్ర స్థాయి సమావేశాలకు వెళ్ళినప్పుడల్లా అక్కడ కొందరి ఉన్నతాధికారులను కలిసి తాను ఆ పోస్టులో కొనసాగడానికి సహకరించాలని కోరితే... తన పోస్టుకు ఎలాంటి ఢోకా లేదని చెప్పినట్లు ఆయన తన సన్నిహితులతో చెప్పుకుంటున్నట్లు సమాచారం. ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆ ఏడి అదనపు బాధ్యతలకు అర్హుడు కాదని చెప్పినప్పటికీ కూడా ఆయనకు ఆ శాఖ రాష్ట్ర కార్యాలయంలోని కొందరు రాష్ట్ర స్థాయి అధికారులు సహకరిస్తుండటం గమనార్హం. దీనిని బట్టి చూస్తే ఆ ఏడి తన అదనపు బాధ్యతలు కోసం ఏ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

### హిందూ మనోభావాలను

## కించపరచడం ఎమ్మెల్యేకు సరికాదు



గోరంట్ల, మేజర్ న్యూస్ : హిందూ మనోభావాలను కించపరచే విధంగా ఎమ్మెల్యే శంకర్నారాయణ మాట్లాడడం సరికాదని సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షుడు జిఎం శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల క్రైస్తవుల ప్రార్థన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్నారాయణ మాట్లాడుతూ దేవుళ్లను ప్రార్థించేవారు వారు మాత్రమే బాగుండాలి, వారి బంధువులు బాగుండాలనే స్వార్థంతో పూజలు పాటిస్తారని, అయితే క్రైస్తవులు మాత్రం సమాజం బాగుండాలి అన్న లక్ష్యంతో ప్రార్థనలు చేస్తారని అనడం హస్యాస్పదం అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు దేవాలయాలను సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా వుండాలని, రాష్ట్రంలో ప్రజలందరూ బాగుండాలని, ప్రార్థనలు చేశామని చెప్పడం పరిపాటిగా వారు అంటుంటారు, అయితే వీరు చెప్పేవన్ని అభద్దాలేనా, ఒక క్రైస్తవులు మాత్రమే సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నారా అని ప్రశ్నించారు. మీరు ప్రతిది రాజకీయ లబ్దితోనే మాట్లాడుతున్నారని, హిందూవుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు.

### కుమ్మర శాలివాహనులు

# రాజకీయ శక్తిగా ఎదగడం టీడీపీతోనే సాధ్యం

### -కుమ్మర శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మదనాపు పోతలయ్య



బత్తలపల్లి మేజర్ న్యూస్ : అనంతపురం పార్లమెంట్, అనంతపురం నియోజకవర్గం అనంతపురం నగరం నందు 30 డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు బీసీ పోరు బాట బాట మరియు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమ కుమ్మర శాలివాహన సాధికార సమితి అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ ప్రదీప్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులు హాజరైన రాష్ట్ర కన్వీనర్ మదనాపు పోతలయ్య. ఈ సమావేశంలో కుమ్మరి శాలివాహనులను ఉద్దేశించి మాట్లాడుతూ మనందరం ఏకతాటిపై వచ్చి కుమ్మర శాలివాహనులు అభివృద్ధి చెందే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మనము రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా సమాజంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించాడు. మన కుమ్మరి శాలివాహనులు అన్ని విధాల అభివృద్ధి చెందడానికి తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన కుమ్మరి శాలివాహన సాధికార సమితి ద్వారా సాధ్యమని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాధికార సమితి డైరెక్టర్ ఓబులపతి మాట్లాడుతూ మనము ఆధునిక యుగం నుండి ఎంతో పరిజ్ఞానం కలిగిన కుమ్మరి శాలివాహన కులమునకు చెందిన వారము మనందరం ఐకమత్యంతో ముందుకెళ్ళి మన భావితరాల పిల్లల అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు.జిల్లా కన్వీనర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మనందరం ఈ సమాజంలో ముందుకెళ్లాలంటే ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని తెలిపారు. అనంతపురం జిల్లా కుమ్మరి శాలివాహన సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ మాట్లాడుతూ మనందరం తెలుగుదేశం ప్రభుత్వంలో మనం ఎన్నో సంక్షేమ పథకాలు పొంది ఉన్నాము ముఖ్యంగా రాష్ట్రంలోనే ఎక్కడ లబ్ధి పొందని విధంగా ఉమ్మడి అనంతపురం కుమ్మరి శాలివాహనులు కోట్లాది రూపాయలు సబ్సిడీ రుణాలు పొంది ఉన్నామని తెలియపరిచారు. భానుకోట రామాంజనేయులు మాట్లాడుతూ మనము 2024 లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కులాయప్ప,వరిమడుగు వెంకట రాముడు,తిప్పయ్య స్వామి, ఓబులప్ప, ప్రమీల, అజయ్ కుమార్ బాబు తదితర కుమ్మరి శాలివాహన నాయకులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్‌పై విద్యార్థులకు అవగాహన

## - శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మోటుమర్ల గ్రామంలో గల కస్తూరిబా గాంధీ హాస్టల్లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగిందని శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పిస్తే, మంచి ప్రయోజనం తో పాటు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా మానవ హక్కుల ఉపయోగాలను తెలుపుతూ, పాఠశాల విద్యార్థినీలకు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు,వాటి ద్వారా గల ప్రయోజనాలు కూడా వివరిస్తూ, ఉపయోగించుకోవలసిన పద్ధతిని కూడా తెలపడం జరిగిందన్నారు. అనంతరం గత సంవత్సరం ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి ఈ ఎస్ వి ఆర్ సేవా ట్రస్టు వారి సహకారంతో నగదు పురస్కారాలు కూడా అందించడం మాకెంతో సంతోషాన్ని కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ హెచ్ ఆర్ పి సి ధర్మవరం సభ్యులు ఫరూక్ ఉల్లా, ఇమామ్, ముదషీర్, కలీం, కళాశాల ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీభక్త కనకదాసు విగ్రహావిష్కరణ

మొదటి పేజీ తరువాయి

ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావే శంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలను, సహాయ సహకారాలను ప్రభుత్వ సహాకారం అందజేశామని, ఎటువంటి విఘ్నాలు లేకుండా విగ్రహావిష్కరణ జరగడం ఎంతో ఆనందదాయకమ న్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కురుబలు హాజరు కావడం, కొద్ది రోజుల క్రితమే అనంతపురంలో 220విగ్రహాలు ఏర్పాటు చేస్తు గుడికట్లు సంబరాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. భక్తకనకదాసు ఎన్నో రచనలు రచించి, ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించిన మహానుభావుడని మాజీ ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు.

ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కురుబ కులస్తులు మాటిస్తే కట్టుబడి ఉండే వ్యక్తులని, వారు ఐక్యంగా ఉండి ఉన్నత చదువులు చదివితే ఉన్నత ఆశయాలు సాధించవచ్చు నని, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందునని, ఆయన అన్నారు. భక్తకనకదాసు కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడని మహానుభావుడని, అన్ని మతాలను సమానమన్న వ్యక్తి అని ఎంపీ గోరంట్ల మాధవ్ కొనియా డారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘ నాయకులు ఈశ్వరయ్య, రాజహంస శ్రీనివాసులు, బోరంపల్లి ఆంజినేయులు, మాలగుండ్ల మల్లికార్జున, శశిభూషన్ పటేల్, సాయి కళ్యాణ్, రామ్మోహన్, రంగనాథ్, వెంకటేశ్, జగదీశ్, ఆంజినేయులు, సత్యనా రాయణ, గిరితో పాటు పెద్ద ఎత్తున కురుబ కులస్తులు పాల్గొన్నారు.

# భారత్ శక్తిమంతంగా ఎదగాలన్నదే...

## ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్ష

### రాయంపల్లి, బూదగవిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రజలను పేదరికం నుంచి విముక్తి కలిగించి, 2047 నాటికి భారత్ ను వికసిత్ దేశంగా మార్చాలన్నదే భారత ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని ఈవోపీఆర్డి చంద్రమౌళి అన్నారు. మండల పరిధిలోని రాయింపల్లి, బూదగవి గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఈవో పిఆర్‌డి చంద్రమౌళి మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబం లబ్ధి పొందాలన్న గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మోడీ హామీ రథాన్ని ప్రతి గ్రామానికి పంపి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన పెంచుతున్నట్లు చెప్పారు. అర్హత కలిగిన వారు గ్యాస్ కనెక్షన్, కిసాన్ క్రెడిట్ కార్డు, నివాస గృహానికి నిధులు, ఆయుష్మాన్ భారత్ కార్డు ఇలాంటి అనేక రకాల పథకాలు పొందవచ్చని సూచించారు. దేశ ప్రజల కోసం కేంద్రం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు వివరించారు. రాయంపల్లి సర్పంచ్ సుజాత, పంచాయతీ కార్యదర్శి, వసికేరి మహేష్, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యమున ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంతాలు జరిపారు. ప్రైవేటు కంపెనీ ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టు కింద డ్రోన్ ఉపయోగాన్ని మండల అధికారుల సమక్షంలో రైతులకు కంపెనీ ప్రతినిధులు వివరించారు. బుదగవి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ లక్ష్మీదేవి, ఈఓఆర్‌డి చంద్రమౌళి, వైకాపా నాయకులు వడ్డే భీమేష్ తో కలిసి లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకటేష్ నాయక్, ఎంఈఓ 2రమాదేవి, ఆరోగ్య కార్యకర్త నిమ్మల వెంకటేష్,కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, స్థానిక వైకాపా నాయకులు ప్రభాకర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ విశ్వనాథ్, డిజిటల్ నాయకులు ఎర్రి స్వామి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కృష్ణయ్య, మహిళా పోలీస్ పక్రున్ని, ఏఎన్‌ఎం సలీమా, వివిఎస్‌ఏ ఉష, స్థానిక వైకాపా నాయకులు ప్రభాకర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి (ఎన్‌హెచ్‌ఆర్‌పిఎఫ్) ఆధ్వర్యంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ డే





**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** బీసీ హాస్టల్ నందు ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వరల్డ్ హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా, మానవ హక్కుల అవగాహన సదస్సును ఏర్పాటు చేయడమైనది. ఈ సదస్సులో విద్యార్థులకు హక్కుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు అనంతపురం జిల్లా అధ్యక్షులు వై రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది డా బిఎస్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, సత్యసాయి జిల్లాల జోనల్ కన్వీనర్ గుమ్మనూరు నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, గుంతకల్ పట్టణ అధ్యక్షుడు బోయ వెంకటేశులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డా బిఎస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మానవ హక్కులపై అవగాహన పెంచుకోవాలని, 1948లో డిసెంబర్ 10వ తేదీన ఐక్యరాజ్యసమితి సాధారణ సభ విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసిందని, అప్పటినుండి అంతర్జాతీయమానవ హక్కుల దినోత్సవం గా జరుపుకుంటున్నామని, మానవ హక్కులకు భంగం కలకూడదని ఈ నిర్ణయం తీసుకొని అన్ని దేశాలు సంతకాలు పెట్టినట్టు తెలిపారు. అలాగే మానవ హక్కుల ప్రాథమిక హక్కులు, ఎక్కడైనా నివసించే హక్కు, ఏ వృత్తితోనైనా జీవించే హక్కు, స్వాతంత్రపు హక్కు భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు, స్వాతంత్రపు హక్కు పీడనాన్ని నిరోధించే హక్కు, చట్ట రక్షణలో సమానత్వం, సామాజిక న్యాయం, సమానత్వపు హక్కు,రాజ్యాంగ పరిరక్షణ హక్కు, తదిత హక్కుల గురించి చర్చించడం జరిగింది. మానవ హక్కులకు భంగం కలిగితే చట్టాలు, కోర్టులు ఉన్నాయని అలాగే, ప్రభుత్వ సంస్థలు దేశవ్యాప్తంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి), రాష్ట్రంలో స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎస్‌హెచ్‌ఆర్‌సి) హక్కులను కాపాడ్డానికి ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు వాటిలో ఉంటూ హక్కులకు రక్షణగా పనిచేస్తాయని సందర్భంగా తెలిపారు. తదనంతరం బీసీ హాస్టల్ ప్రిన్సిపల్ నాగమణి పర్యవేక్షణలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని వసతులను పర్యవేక్షిస్తూ తన కర్తవ్యాన్ని కరెక్ట్ గా నిర్వహిస్తున్న వార్డెన్ నాగమణిని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఘనంగా సన్మానించింది.

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంహెచ్ ఇనాయతుల్లా

హిందూపురం మేజర్ న్యూస్:





హిందూపురం పట్టణంలోని వ్యాపారవేత్త, సామాజిక వర్గానికి సేవకుడు ఎం.హెచ్ ఇనాయితుల్లా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి రాబోవు ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేయాలని కోరుతూ హిందూపురం పట్టణంలో ద్విచక్ర వాహన మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా ఆశేష అభిమానుల సమక్షంలో ఎం.హెచ్ ఇనాయితుల్లా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం ఎంజీఎం స్కూల్ క్రీడా మైదానం నుండి రిలయన్స్ పెట్రోల్ బంక్, గురునాథ్ సర్కిల్, సద్భావన సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, గాంధీ సర్కిల్ మీదుగా పరిగి రోడ్డు వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఎం.హెచ్ ఇ నా యి తుల్లా విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా హిందూపూర్ నియోజకవర్గంలో వివిధ రకాల సేవ కార్యక్రమాల నిర్వహించి ప్రజల మన్నలను పొందానని తెలిపారు, ప్రస్తుతం తన వ్యాపారాల తో బిజీగా ఉన్నానని అయితే ఇటీవల హిందూ, ముస్లిమ్స్ క్రిస్టియన్ తదితర వర్గాల వారు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి రాబోవు ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేయాలని తనను కోరుతున్నారన్నారు, అన్ని వర్గాల అభిమానుల కోరిక మేరకు గత ఆరు నెలలుగా అన్ని వర్గాల ప్రజలతో కలిసి వారి కష్టనష్టాలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి మార్గం చూపడానికి ప్రయత్నం చేస్తున్నానన్నారు, ప్రజలు ఆశీర్వదిస్తే రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఏదైనా రాజకీయ పార్టీ అభ్యర్థిగా లేదా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు, త్వరలో అన్ని వర్గాల ప్రజల తో చర్చించి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి రాజకీయ రంగంలో చురుకైన పాత్ర వహిస్తానని తెలిపారు

## డాబాలు, హెూటళ్లలో

# పోలీసుల దాడులు

### జిల్లా వ్యాప్తంగా తనిఖీలు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్,:** జిల్లాలోని డాబాలు, హెూటళ్లలో అక్రమంగా మద్యం వినియోగించకుండా మరియు లాడ్జిల్లో పోలీసులు దాడులు నిర్వహించారు.



అక్రమ మద్యం నియంత్రణ ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న డాబాలు, హెూటళ్లలో పోలీసు లు దాడులు చేపట్టారు. హెూటళ్లు, డాబాల్లో మద్యం విక్రయించడం, అనుమతించడం మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేధం. ఈనేపథ్యంలో జిల్లాలో ఎక్కడా కూడా డాబాల్లో మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం వినియోగానికి అనుమతి లేకుండా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నారు. అంతేకాకుండా.. పార్కులు, శివారు ప్రదేశాలు, వల్నరబుల్ ప్రాంతాలలో మద్యం వినియోగించకుండా ప్రత్యేక నిఘా వేసి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేశారు. వీటితోపాటు కర్నాటక మద్యం జిల్లాలోకి అక్రమ రవాణా, విక్రయాలు జరుగకుండా జిల్లా అంతటా వాహనాల తనిఖీలు, దాడులు చేశారు. వీటితో పాటు లాడ్జిల్లో తనిఖీలు చేపట్టారు. బస చేసే వ్యక్తులు అనుమానాస్పదమని భావిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

### గిరిజన మహిళ పింఛన్

# తొలగించడం అన్యాయం

**- గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ నిన్నటి రోజు గుంతకల్లు మండలం నక్కనదొడ్డి తాండ గ్రామంలో నివాసముండే గిరిజన మహిళ అంధురాలు సరోజమ్మ పింఛన్ తొలగించరని మనస్థాపం చెంది చనిపోయిన విషయం తెలుసుకొని గుంతకల్లు ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం సంఘటనకు సంబంధించిన విషయాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ సరోజమ్మ అంధురాలు కావడం వలన గత టీడీపీ హయాంలో వికలాంగులకు పింఛన్ అందించేవారు, కానీ ఒకే రేషన్ కార్డు నందు నమోదు అయిన తన తమ్ముడికి లోకో పైలెట్ ఉద్యోగం వచ్చిందనే సాకుతో వైసీపీ ప్రభుత్వం దాదాపు ఒక సంవత్సరం నుండి పింఛన్ నిలిపివేసింది, గడప గడపకు కార్యక్రమం లో గ్రామనికి వచ్చిన ప్రజా ప్రతినిధులను, సచివాలయం సిబ్బందిని పింఛన్ పునర్దించాలని మోరపెట్టుకున్న స్పందించక పోవడంతో మా స్థాపానికి చెంది నిన్నటి రోజు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోవడం చాలా బాధాకరమన్నారు. అంధురాలు అయిన గిరిజన మహిళ పింఛన్ తొలగించడం చాలా అన్యాయమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నక్కన దొడ్డి గుంతకల్లు మండలం, పట్టణం టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు రాప్తాడులో 'బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ'



**రాప్తాడు, మేజర్ న్యూస్** : నేడు రాప్తాడులో 'బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంను మధ్యాహ్నం 3గంటలకు నిర్వహిస్తున్నామని మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ విచ్చేస్తున్నారని, తెదేపా మినీ మేనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి వివరించనున్నార న్నారు. కావున రాప్తాడు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు జీవనజ్యోతి పాఠశాల విద్యార్థి ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : గత నెల ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-14 హాకీ పోటీలలో, పట్టణంలోని జీవన జ్యోతి పాఠశాలలో 9వ తరగతి చదు వుతున్న ఎస్. ఫజులుద్దీన్ ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెచ్ఎం. సిస్టర్ ఝాన్సీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపికైన ఫజ్జులుద్దీన్ అనే విద్యార్థి ఈనెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు అన్నమయ్య జిల్లాలోని మదనపల్లిలో జరుగు ఎస్ జి ఎఫ్ అండర్ -14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం తో పాటు పాఠశాల పిఈటి, ఉపాధ్యాయ బృందం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహణ పై

# బీజేపీ నాయకుల మండిపాటు

మొదటి పేజీ తరువాయి

బిజేపీ స్టేట్ ఎక్జిక్యూటివ్ మెంబర్ జి. లలిత కుమార్ అడ్డు తగిలి ప్రశ్నల వర్షం కురిపించడంతో ఏ.ఏం.సి అధికారులు ఒక్క సారిగా అవాక్కయ్యారు. నగర పాలక సంస్థ కార్యక్రమం లాగే తూతూ మంత్రంగా చేద్దామని భావించిన అధికారులకు బీజేపీ నాయకులు అడ్డు తిరగటంతో వేదిక మీద కూర్చున్న అధికారులు చప్పుడు చేయకపోవడం గమనార్హం.

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించే ప్రచార వాహనం (డిజిటల్ వాహనం ) ఎక్కడ అని లలిత కుమార్ అడ్డుతగిలడంతో అధికారులు వాహనానికి డబ్బులు చెల్లించలేదని ఏదో ఒక మాట చెప్పి తప్పించుకుందామనుకున్నారు దీనిపై బిజెపి నాయకులు సంభంధించిన వాహన సిబ్బిందికి ఫోన్ లో మాట్లాడి వెంటనే అక్కడికి రప్పించారు. ప్రచార వాహనం లేకుండా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం నిర్వహించ వద్దని అలా నడిపితే అసవరం అయితే బిజీపీ పార్టీ తరుపున అడ్డుకుంటామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి సమావేశాల్లో చెప్పడం లేదని అసలు సమావేశం ముఖ్య ఉద్దేశ్యం ఎందుకు అనేది చెప్పడం లేదని అధికారులపై లలిత్ కుమార్ మండిపడ్డారు. సమావేశంలో లలిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర. భారతదేశంలో ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలన్నీ ఈ యాత్రలో ప్రతిబింబించనున్నాయన్నారు.. పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు, చర్యలను వివరించేందుకు వికసిత్ భారత్



సంకల్ప్ యాత్రను రూపొందించిందన్నారు. దీనిని నవంబర్ 15వ తేదీన ఆదివాసీ గౌరవ్ దివస్ సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీయే జెండా ఊపి ప్రారంభించారని, గడిచిన పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమాలను గ్రామస్థాయిలో వివరించేందుకు ప్రత్యేకంగా ఐసీఈ వ్యాన్లను ఏర్పాటు చేశారు. ఈ వ్యాన్‌లు జిల్లాల్లోని అన్ని గ్రామ పంచాయితీల్లో కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమాలపై ప్రచారాన్ని అందిస్తాయని తెలిపారు . కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోందని , వీటిపై గ్రామీణ స్థాయిలో చాలా మందికి అవగాహన లేకపోవడం వల్ల లబ్ధి చేకూరడం లేదని ప్రభుత్వం దృష్టికి వచ్చిన కారణంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు . కేంద్ర ప్రభుత్వం మొదట గర్భం దాల్చిన గర్భవతులకు కేంద్ర ప్రభుత్వం 6000 అందిస్తోందన్నారు. పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం, పీఎం కిసాన్ యోజన పథకం నుంచి రుణాలు మోడీ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరంగా చెప్పేందుకే డిజిటల్ వాహనంలో ప్రధాని మోడీ ప్రసంగం ఉంటుదని , కేంద్ర ప్రభుత్వం పథకాలు గురించి క్షుణ్ణంగా వివరించే అందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించరని ఆయన తెలిపారు.

### నాలుగున్నరేళ్లలో ప్రాజెక్టులపై

# శ్వేత పత్రం విడుదల చెయ్

మొదటి పేజీ తరువాయి

అమలు చేసే పథకాల వలన ఏ కుటుంబంలో ఎంత లబ్ధి చేకూరుతుందన్నది తెలియజేశారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్నప్పుడు.. శాశ్వత ప్రాతిపదికన జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే క్రమంలో భాగంగా ప్రధాన కాలువ నిర్మాణంతో పాటు కనగానపల్లి మండలంలో సోమరవాండ్లపల్లి పుట్టకనుమ ప్రాజెక్టులను తీసుకొచ్చామని.. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక పుట్టకనుమ ప్రాజెక్టును రద్దు చేశారన్నారు. 2019ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే.. కచ్చితంగా ముందుగానే డిజైన్ చేసిన అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేవారమన్నారు. వైసీపీ నాయకులు పుట్టకనుమను రద్దు చేసి.. ముట్టాల, తోపుదుర్తి,



దేవరకొండ రిజర్వాయర్లను నిర్మిస్తామని ప్రగల్భాలు పలికారని. కనీసం వాటినైనా పూర్తి చేస్తారనుకున్నామన్నారు. కానీ తీరా చూస్తే.. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి కనీసం ఒక ఎకరం కూడా భూసేకరణ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటి కోసం లక్ష రూపాయల నిధులు కూడా మంజూరు చేసిన పరిస్థితి లేదన్నారు. సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం కొంతవరకు పనులు చేశాక.. కాంట్రాక్టర్ కి బిల్లులు ఇవ్వకపోవడంతో ఆ పనులు కూడా నిలిచిపోయాయన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. లక్ష ఎకరాలకు నీరు ఇచ్చామని చెప్పే ఎమ్మెల్యే.. కనీసం పిల్ల కాల్వలు కూడా బాగు చేయించలేకపోయారన్నారు. కనీసం భూసేకరణ చేయలేని అసమర్థ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాటలు మాత్రం బాగా చెబుతారని విమర్శలు గుప్పించారు.

### ప్రకృతిని పరిరక్షించుకోకపోతే...

# మానవాళికి ముప్పు తప్పదు

**కుందుర్పిలో నిర్వహించిన వాతావరణ సదస్సులో ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి హెచ్చరిక**

**కుందుర్పి, మేజర్ న్యూస్** : నేటి కంప్యూటర్ ప్రపంచాన్ని కలవర పెడుతున్న పెద్దసమస్య గ్లోబల్ వార్మింగ్ అని,మారుతున్న వాతావరణ పరిస్థితులపై అవగాహన పెంచుకుని పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసేందుకు ప్రపంచ దేశాల అధినేతలు దుబాయిలో నిర్వహిస్తున్న సిఓపి-28 సమాహారంగా మండల కేంద్రమైన కుందుర్పిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం 'ప్రకృతి సుస్థిరతకు విలువలతో కూడిన జీవనశైలి' అనే అంశంపై ఎస్కే చారిటబుల్ ట్రస్ట్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో వాతావరణం మార్పులపై అవగాహనసదస్సు ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎస్కే లెనిన్ బాబు అధ్యక్షతనఆదివారం జరిగింది. ఈ




సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రముఖ పర్యావరణ వేత్తలు, పబ్లిక్ పాలసీ రూపకర్తలైన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి, ప్రముఖ దొంతి నరసింహారెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న భూతాపానికి కారణం మానవుడి అత్యాశేనని, ముఖ్యంగా శిలాజ ఇంధనాలైన బొగ్గు,పెట్రోలు లాంటి వాటిని విపరీతంగా వినియోగిస్తూ వీటిని మండించడం ద్వారా వాతావరణంలో కర్బన పదార్థాల శాతం పెరిగి, వాతావర ణంలో విపరీతమైన మార్పులు చేసుకుంటున్నయని ఫలితం గానే ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయని, జీవవైవిద్యం దెబ్బతింటోందన్నారు. ప్రకృతి వనరులను పొదుపుగా వాడుకొని పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుందన్నారు. స్వార్థంతో విచక్షణారహితంగా అడవులను నాశనం చేసి వాటి స్థానంలో ప్లాస్టిక్ చెత్తకుప్పలను పెంచుతున్నామని కర్బన పదార్థాలను మనం తీసుకొని మనకు ప్రాణవాయువు అందించే అడవులను నాశనం చేయడం వల్ల భూమి రోజురోజుకు వేడెక్కుతోందని, ప్రతి సంవత్సరము ఒకటి రెండు డిగ్రీల ఉష్ణోగ్రత అధికంగా పెరుగుతోందని, ఇప్పటికే వాతావరణంలో వేడి రేడియేషన్ ఫలితంగా కొన్ని పక్షులు జంతువులు అంతరించిపోయాయన్నారు. ఇప్పటికైనా మేలుకోకపోతే భవిష్యత్తులో మనం భూమిపై నివసించే పరిస్థితి ఉండదన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు మనం భవిష్యత్తులో ఎదుర్కోబోయే ముప్పును గురించి హెచ్చరిస్తున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని పర్యావరణ పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే మన మనుగడ కష్టమని ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు మరియు పేదలు ఎక్కువగా దీని ప్రభావానికి గురి అవుతారని ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ తీవ్రమైన వ్యాధులు ప్రబలి మరణాల సంఖ్య పెరుగుతుందన్నారు. దుబాయ్ లో జరుగుతున్న ప్రపంచ స్థాయి వాతావరణ సదస్సుకు దీటుగా కుందుర్పి లాంటి మారుమూల ప్రాంతంలో వాతావరణ సదస్సును నిర్వహించడం ఇందులో విద్యార్థులు, ఉపాధ్యాయులు రైతులు యువకులు భాగస్వాములు చాలా ఆనందంగా ఉందన్నారు. ఎస్.కె చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రజా గాయకులు ఎస్.కె లెనిన్ బాబు మాట్లాడుతూ ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విలువలబడి విద్యార్థులందరూ పర్యావరణ సైనికులై పర్యావరణ పరిరక్షణ కోసం గ్రామ గ్రామాన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటేలా ప్రకృతి వనరులను పొదుపుగా వాడుకునేలా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళేలా అందరినీ చైతన్య పరుస్తామన్నారు. ఈ వాతావరణ సదస్సులో ఇటీవలే ప్రతిష్టాత్మక కర్మవీర చక్ర అవార్డును అందుకున్న పాలవాయి గ్రామానికి చెందిన సుస్థిర వ్యవసాయ రైతు నారాయణను పర్యావరణ శాస్త్రవేత్తలు పురుషోత్తంరెడ్డి, దొంతి నరసింహారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే చరిట్రబుల్ ట్రస్ట్ సభ్యులు జగదీష్, టి.రాజు, విలువలబడి కోఆర్డినేటర్లు బొమ్మలింగ, రఘువీరా, దిలీప్, శ్రీకాంత్, ఉమాదేవితో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, రైతులు, యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే...



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ఆదివారం వారి కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన రూ. 9.25 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదా రులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహాయ నిధి నుండి ఆరోగ్యశ్రీ నందు కవర్ కానటువంటి వివిధ జబ్బులతో బాధ పడుతూ ప్రైవేటు ఆసుపత్రి నందు చికిత్స తీసుకొన్న వారి కి నేడు రూ.9.25 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారు లకు అందజేయడం జరిగిందన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ పథ కాన్ని జగన్మోహన్ రెడ్డి రూ.1000 రూపా యలకు పైబడిన ప్రతి జబ్బుకు ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తూ పేదవారి ఆరోగ్యానికి భరోసా ఇచ్చారన్నారు. 108 ,104 వాహనాలను ఆధునికీకరించి పేదల వైద్యాన్ని సులభతరం చేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డి, లబ్ధిదారు లందరి తరపున ధన్య వాదాలు తెలిపారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

## సరస్వతి నిలయాలు.. గురుకుల పాఠశాలలు

### – ఆలూరు సాంబశివారెడ్డి..



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** గురుకుల పాఠశాలలో చదువుకోవడం ఒక వరం లాంటిదని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా గ్యారంపల్లి గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబ శివ రెడ్డి మాట్లాడుతు.. పూర్వ, ప్రస్తుత విద్యార్థులను, పాఠశాల సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. గురుకుల పాఠశాలలు మంచి చదువుతోపాటు క్రమశిక్షణను, సాంఘిక జీవనాన్ని, సామాజిక స్పృహను నేర్పిస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల పాఠశాలలకు మహర్దశ పట్టిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు.

## తెలుగు వెలుగు జాతీయ నంది పురస్కారం



శింగనమల మేజర్ న్యూస్ : శింనమల మండలం, చిన్న జలాలపురం బి. కుళ్లాయప్ప కి తెలుగు వెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సేవ సంస్త యొక్క స్ఫూర్తి నంది పురస్కారం ప్రముఖుల చేతుల మీదుగా బాలోత్సవ్ భవనం శ్రీకృష్ణదేవరాయ కళాక్షేత్రంలో అందుకోవడం జరిగినది, తెలుగు వెలుగు సాహితి జాతీయ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మ శ్రీ పోలోజ్ రాజ్ కుమార్, సంస్థ జాతీయ కన్వీనర్, డా,,రంగి శెట్టి రమేష్, సుబ్రహ్మణ్యం జమ్ము కాశ్మీర్, బ్రహ్మశ్రీ పంతుల వెంకటేశ్వర్లు సంస్థఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు, ఈ అవార్డునుఅందజేశారు, అవార్డు గ్రహీత మాట్లాడుతూ నంది పుష్కర అవార్డు నన్ను వరించినందుకు చాలా సంతోషంగా నేనెంతో గర్వపడుతున్నానని కళా రంగంలో రానిస్తున్న వారందరికీ అవార్డులు రావాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో శ్రీ కోదండరామ చెక్కభజన వ్యవస్థాపకులు మేకల కుల్లాయప్ప రాఘవ బండారునగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఆసియన్ టెన్నిస్ బాల్ క్రికెట్ జట్టుకు జిల్లా క్రీడాకారుడు ఎంపిక..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**
నేపాల్ దేశం పొఖ్రా పట్టణంలో డిసెంబర్ 27 నుంచీ జనవరి 3 వరకు జరిగే సౌత్ ఆసియన్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్షిప్ జట్టుకు అనంతపూర్ జిల్లా శ్రీ రంగ పురం గ్రామము,బెలుగుప్ప మండలంకు చెందిన క్రీడాకారుడు సంతోష్ ఆర్థికంగా ఇబ్బందులు ఏదురుకుంటున్నాడు. సందర్భంలో దాతలు ముందుకు వచ్చి అక్షరాల రూ. 75,000ఆర్థిక సహాయం అందించారు. వారు బెలుగుప్ప చెందిన త్రీలోకనాథ్ రెడ్డి ,శ్రీనివాస రెడ్డి , ముత్యాల రెడ్డి ,శ్రీ రంగపురం సర్పంచ్ మారుతి రెడ్డి, సంతోష్ కి ఆర్థికంగా సహాయం అందించారు. ఇంకా దాతలు ఉంటే తమ వంతు ఆర్థిక సహాయం అందించి క్రీడకారుని కి ప్రోత్సహించలని కోరారు. ఫోన్ పే నెంబర్. 6304931219 దయచేసి క్రీడకారునికి సహాయం చేయాలని జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రదాన కార్యదర్శి చందన అన్వర్ బాషా తెలిపారు.



## టిడిపిలో చేరిన 100కు పైగా కుటుంబాలు



పుట్టపర్తి – ఓ డి సి. మేజర్ న్యూస్: ఓబుల దేవర చెరువు మండలం లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మండలంలోని తంగేడు కుంట పంచాయతీ పరిధిలోని మద్దకవారిపల్లి, తంగేడు కుంట తదితర గ్రామాల నుంచి 100 కుటుంబాలకు పైగా తెలుగుదేశం పార్టీలో చేరాయి. పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మద్దకవారిపల్లి కి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చౌడ కిష్టప్ప ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరాయి. గత స్థానిక సంస్థల ఎన్నికలలో పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేసిన చౌడ కిష్టప్ప తన అనుచరులతో కలిసి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తంగేడు కుంట పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్న సందర్భంగా ఓబుల దేవర చెరువు నుంచి తంగేడు కుంట వరకు దాదాపు 16 కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీ జరిగింది. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ జరగగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ద్విచక్ర వాహన ర్యాలీపై పూల వర్షం కురిపించారు. ఓబుల దేవల చెరువు మండల కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో ఆదివారం దాదాపు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి తదితరులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## అయోధ్య రాముని అక్షింతలు గ్రామపంచాయతీలకు వితరణ



**మడకశిర, మేజర్ న్యూస్ :** అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జనవరి 22వ తేదిన శ్రీ రాముడి విగ్రహం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీ రాముల వారికి పూజించ బడిన పవిత్ర అక్షింతలు మడకశిర మండల క్షేత్రానికి వచ్చిన విషయం అందరికి తెలిసిందే. వీటిని పంపిణీ చేయడానికి ఆదివారం సరస్వతి విద్యా మందిరం లో సమావేశం నిర్వహించారు .ఈ పవిత్ర అక్షింతలు గ్రామ పంచాయతీ లకు వితరణ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా అక్షింతలు గ్రామాల్లో ఏ విధంగా ఇళ్లకు చేర్చాలి ఏ విధంగా ఉపయోగించాలి అన్న అంశంపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు జంజప్ప ,మడకశిర ప్రకండ కార్య అధ్యక్షులు గోపాలకృష్ణ , అధ్యక్షులు దేవరాళ్లప్ప , కార్యదర్శి అరవింద్ , సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం పతంజలి యోగ ముఖ్య శిక్షక్ బయ్యన్న హిందూపురం నుంచిముఖ్య అతిగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ ప్రతినిధి సర్వేశ్వరన్ ఈ పవిత్ర అక్షింతలు ను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి ఏ విదంగా చేర్చాలి అనే విషయం పైన మార్గ దర్శనం చేసి అవగాహన కల్పించినారు. అలాగే మడకశిర మండలం లోని ప్రతి పంచాయతీ కీ అక్షింతలు ఐదు కిలోలు వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

నల్లమాడ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు గడప గడపకు కార్యక్రమంలో భాగ ఆదివారం మండలం లోని రాగానిపల్లి, గోపేపల్లి తదితర గ్రామాలలో ఇంటింటా కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామాల నాయకులు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి పూల మాలలు వేసి హారతు లుబట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గడపగ డపకు ప్రభుత్వం ఇచ్చి న సాయాన్ని వివరి స్తూ మరోసారి సీఎం జగన్, పుట్టపర్తి నియోజక వర్గం లో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. గతంలో ఇంటింటికి సంక్షేమ ఫలాలు వచ్చేవి కాదని ఈ ప్రభుత్వంలో పార్టీలు కచ్చితంగా సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి అంద జేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజక వర్గంలో ఎంతో అభివృద్ధి చేస్తున్నా మని అభివృద్ధి చేసే పార్టీకి మద్దతు తెలపాలని పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అనేక సంక్షే మ ఫలాలను అందించి ప్రజల వద్ద చెప్పాలని అందిస్తున్న ఈ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## బీజేవైఎం కొత్తచెరువు మండల అధ్యక్షుడుగా ఆంజనేయులు..

కొత్తచెరువు, మేజర్ న్యూస్: కొత్తచెరువులో జరిగిన బీజేవైఎం స్వసక్తికరణ సమావేశంలో భాగంగా కొత్తచెరువు నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగా కొత్తచెరువు మండల నూతన అధ్యక్షుడిగా ఆంజనేయుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రవితేజ రెడ్డి , బీజేవైఎం జిల్లా కార్యదర్శి జల్లా కార్తీక్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ, మండలంలో అన్ని వర్గాల వారిని సమన్వయంతో విధులు నిర్వర్తిస్తానని ఆంజనేయులు తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి

### – బిజెపి నాయకుల డిమాండ్



తాడిపత్రి మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాప్ రెడ్డి తన నివాసంలో మాట్లాడుతూ గత నెల క్రితం రాష్ట్ర ప్రభుత్వము తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే కొత్త చట్టము 27 ద్వారా తెచ్చిన ఈ చట్టం ముఖ్యంగా పేద ప్రజల ఆస్తులకు చాలా ప్రమాదకరము, ఈ చట్టము తేవడం వల్ల అధికారంలో ఉన్న ఏ పార్టీకి సంబంధించిన నాయకులైన , పేద బడుగు బలహీన వర్గాల ఆస్తులను దోచుకునే విధంగా ఈ చట్టం ఉన్నది అని అన్నారు. ఈ చట్టం సెక్షన్ 38వ ప్రకారము సివిల్ కోర్టుకు ఎటువంటి అధికారం లేదు , ఈ చట్టం యొక్క అంశము ప్రాథమిక హక్కులకు రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధంగా ఉందని ,వెంటనే ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం తొలగించాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ తరఫున ప్రజా ఆందోళనలు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం తాడిపత్రి పట్టణ అధ్యక్షుడు మైదుకూరు ఆంజనేయులు కిసాన్ మోర్చా పట్టణాధ్యక్షుడుగా రాజరెడ్డిని నియమిస్తూ నియామక పత్రం అందించడం జరిగినది. మూడు రోజుల క్రితం వివర్స్ సెల్ జిల్లా కన్వీనర్,కో కన్వీనర్లుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నారాయణస్వామి , తులసీదాసులకి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అభినందిస్తూ చిరు సత్కారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణ మోహన్, ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మండల శివ , కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బాల కంబగిరి, యువమోర్చ పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్ రాజు, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, మోర్చా పట్టణ అధ్యక్షుడు ఆవుల సురేష్ కుమార్ , నాగేశ్వర రావు,శివారెడ్డి ,రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,పాల్గొన్నారు.

# సత్యసాయి భజన మండలి భవనానికి భూమి పూజ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సత్యసాయి భజన మండలి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పెన్షనర్ భవన్ వద్ద వున్న పంచాయతీ స్థలంలో భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవం సంభోదితులు, పేదల పాలిట పెన్నిధి అయిన శ్రీ భగవాన్ సత్యసాయి బాబా అయిన ఆయన ఎంతో సహాయ సహకారాలు అందించారని, ఆప్తులను, అన్నార్థులను ఆదుకున్న దేవుడు సాయిబాబా అని ఆయన భజన మండలి భవనానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గోనడం ఆనందమని తనవంతు సాయంగా రూ.50వేలు విరాళం అందజేస్తున్నానన్నారు. ప్రభుత్వ పరంగా కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజా నాగేనాయక్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, సత్యసాయి భజన మండలి మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, డా. సత్యనారాయణ రావు, విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షులు రఘురామరెడ్డి, రత్నమయ్య, మండల



కన్వీనఈ లక్ష్మి నరసప్ప, పట్టణ కన్వీనర్ ధనరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, మేధర్ శంకర్, గంగంపల్లి నాగబూషణరెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యులు డా. బాష, తులసి, ఎంపిటిసి సోమశేఖర్, హిదయతుల్లా, సుభాన్, రామచంద్ర, సుధాకర్, అతావుల్లా వెంకటశివారెడ్డితో పాటు తదితరులు పాల్గోన్నారు.

# పేద ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి

**- రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జయ, నాగభూషణ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉందని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ- అనంతపురం వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి కేశమ్మ అండ్ కీర్తిశేషులు దాసరి పెద్ద వెంకటేశులు జ్ఞాపకార్థం వీరి కుమారుడు దాసరి రమాదేవి, డివి. వెంకటేశులు (చిట్టి) వ్యవహరించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారిని ఘనంగా సన్మానించారు. నేటి శిబిరానికి 168 మంది కంటి రోగులు రాగా, అందులో వారందరికీ వైద్య చికిత్సలను అందించిన ప్రతిప 126 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగింది అని తెలిపారు. వీరందరికీ ఉచిత రవాణా సౌకర్యంతో పాటు ఉచిత ఆపరేషన్లు, ఉచితంగా కంటి అద్దాలు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రతినెల ఈ ఉచిత కంటి శిబిరాన్ని పేద ప్రజల కోసమే



నిర్వహిస్తున్నామని, పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటి చూపు తెప్పించుకోవాలని వారు తెలిపారు. అదేవిధంగా నేత్రదానం చేసి, అందత్వాన్ని నివారించాలని, రెండు జీవితాలలో వెలుగు నింపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, సత్రశాల ప్రసన్నకుమార్, సోలిగాళ్ళ చిన్న వెంకటేశులు, రమేష్ బాబు, బోనాల శివయ్య, కొండయ్య, మనోహర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కాదు.. నిరంకుశత్వానికి వ్యతిరేకం

**-పరిహారం ఇచ్చి.. రైల్వే బ్రిడ్జి పనులు చేయండి**

**-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో శ్రీరామ్ స్పందన**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరంలో ఏ అభివృద్ధి జరిగినా ముందు స్వాగతించేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని.. అలా అని బాధితులకు న్యాయం చేయకుండా ముందుకెళ్తామంటే కచ్చితంగా ప్రశ్నిస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం మండల పరిధిలోని గొల్లపల్లి, బడన్నపల్లి గ్రామాల్లో ఆయన ఆదివారం బాబు ష్యూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలకు వచ్చిన శ్రీరామ్ కు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి టీడీపీ మ్యానిఫెస్టోకి సంబంధించిన కరపత్రాలను అందజేసి.. అందులోని పథకాల గురించి వివరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ, కేతిరెడ్డి కి ప్రజలన్నా.. ప్రజా సమస్యలన్నా లెక్క లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ ఏ పని చేసినా.. ముందుగా ప్రజామోదం ఉండాలన్నారు. ధర్మవరంలోని కదిరి గేట్ వద్ద రైల్వే ఉపరితల వంతెన నిర్మాణం చేపట్టారని.. కానీ దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి సరైన పరిహారం ఇవ్వకుండా ఇక్కడ కూల్చివేతలు చేపట్టడం మీద మాత్రమే తాను స్పందిస్తున్నానని.. రేపు కూడా ఇదే మాట మీద ఉంటానన్నారు. బాధితులందరికీ న్యాయం చేసి బ్రిడ్జి నిర్మాణం చేపడితే.. తాము కూడా సహకరిస్తామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో చాలా చోట్ల బాధితులకు న్యాయం చేయకుండా కేతిరెడ్డి నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని.. అందుకే తాము బాధితుల పక్షాన ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, మాజీ కన్వీనర్ గొట్లూరు శీన , రాంపురం శీన, కిష్టప్ప, బడనపల్లి రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వైద్య చికిత్సలు అందించడం అదృష్టంగా భావిస్తాను

**- రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చేనేత కార్మికులకు కంటి పరీక్షలు చేయడం నా అదృష్టంగా భావిస్తానని రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని శివానగర్ లోని ఏడో వార్డు సచివాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం శ్రీ చౌడేశ్వరి దేవి సేవాసమితి నిర్వాహకులు బీరే శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం డాక్టర్ నరసింహులు, వేరే శ్రీరాములు మాట్లాడుతూ నేడు నిర్వహించిన ఈ శరీరంలో చేనేత కార్మికులకు, వృద్ధులకు, పిల్లలకు, పెద్దలకు కంటి సమస్య ఉన్న వారందరికీ కూడా ఉచితంగా వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 58 మందికి కంటి వైద్య పరిచర్యను నిర్వహించామని, తదుపరి వారందరికీ కూడా ఉచితంగా మందులను పంపిణీ చేసినట్టు వారు తెలిపారు. నాటు వైద్యము ఆర్ఎంపీ డాక్టర్ల వద్దకు వెళ్ళరాదని, స్థానిక ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో కంటి వైద్య చికిత్సలు కూడా చేసుకొని అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత మహిళా నాయకురాలు జయశ్రీ, కౌన్సిలర్ కేత లోకేష్ తో పాటు శ్రీ చౌడేశ్వరి దేవి సేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ హరిహర ధ్యాన కేంద్రం ప్రారంభం



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** నూతనంగా నిర్మించిన శ్రీహరిహర ధ్యాన కేంద్రాన్ని ఆదివారం ధ్యానగురువు బ్రహ్మర్షి గోపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మానవుడు తన లోపల తాను ఆస్వాదించి ఆనందించే ఒక పరిమళమే ధ్యానమన్నారు. ఒత్తిడిలో ఉన్నవాళ్లు ఎట్టిపరిస్థితుల్లో ప్రశాంతంగా జీవితం కొనసాగిం చలేరన్నారు. ధ్యానంవల్ల అన్ని ఒత్తిడులను అధిగమించే అవకాశాలు ఉన్నాయ న్నారు.కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

# బత్తలపల్లిలో శాకాహార ర్యాలీ



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** శ్రీహరిహర ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం శాఖహార ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా బ్రహ్మర్షి గోపా ల్ రెడ్డి హాజరయ్యారు. జంతువులలో అనేక దేవుళ్ళు నిక్షితమై ఉంటారని కావున జంతు హింస మహాపాపమని, శాకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్య వంతంగా ఉండవచ్చునని తెలియపరుస్తూ బత్తలపల్లి పురవీధుల గుండా కీలుగుర్రాలు, మారగాళ్ళు, డప్పులమోతలతో ధ్యానసభ్యులు నినాదాలతో శాఖాహార ర్యాలీని నిర్వహించారు.

# మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిని పరామర్శించిన బికె



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ బాషను మబాజీ ఎమ్మెల్యే, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బికె పార్థసారథి పరామర్శించారు. ఇటీవల జరిగిన ఒక ప్రమాదంలో ఫిరోజ్ బాష చేతికి గాయం కాగా ఇంటిలోనే విశ్రాంతి తీసుకుంటున్నాడన్న విషయం తెలుసుకున్న పార్థసారథి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలపై ఆరా తీశారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప, రాష్ట్ర వాల్మీకి కార్యవర్గ సభ్యులు బెల్లాల చెరువు చంద్ర, రామాంజినేయరెడ్డి, గంగిరెడ్డి, నాగేంద్రతో పాటు ఇతరులు పాల్గోన్నారు.

# నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఏర్పాటు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గం కమిటీని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రంగన్న అశ్వత్ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు అధ్యక్షులుగా అభ్యర్థులను ఎంపిక చేశారు. ఇందులో ధర్మవరం పట్టణ అధ్యక్షులుగా పి. షమీవుల్లా, రూరల్ అధ్యక్షులుగా కె.జంగమన్న, ముదిగుబ్బ మండల అధ్యక్షుడుగా బి. ప్రభాకర్, తాడిమర్రి మండల అధ్యక్షుడుగా బి.గిరి, బత్తలపల్లి మండల అధ్యక్షుడుగా షేక్ గండికోట ముక్తియార్ లను ఎంపిక చేసి పార్టీ ద్వారా వచ్చిన ఆర్డర్స్ కాపీను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ రంగనాయక నారాయణ ఈ కమిటీని ఆమోదం తెలిపినందుకు సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డికి, ఏపిసిసి అధ్యక్షులు పిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాయలసీమ ఇంచార్జ్ జంగా గౌతం, డిసిసి అధ్యక్షులు ఎక్స్ ఎమ్మెల్యే సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేటి శ్రీధర్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తిరిగి తీస్తామని ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని ప్రజల్లోకి వెళ్లి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ పిసిసి డెలికేట్ సభ్యులు మిషారా మద్, మాజీ తాడిమర్రి మండల కన్వీనర్ కాటమయ్య, ధర్మవరం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖరీమ్, మునాఫ్, ఫారూఖ్, జాఫర్, నూరు, షబ్బీర్, రంగనాథ్ తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద మహిళలకు చీరలు పంపిణీ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని సీఎస్ట్ ఐజి మిషన్ చర్చి నందు ఆదివారం ప్రభుత్వ ఉపాధ్యాయులు దార్ల రాజశే ఖర్ దంపతులు పేదల కు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. ఈనెల 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పేదలకు తమ వంతుగా చీరలు పంపిణీ చేసినట్లు వారు



పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో చర్చి ఎగ్జిక్యూ టివ్ సభ్యులు నాథన్ ,చర్చ్ పాస్టర్ ఎంజి జయానందం, కమిటీ సభ్యులు బాలరాజు, రఘు కుమార్, సునీల్ కుమార్, ఉపాధ్యా యురాలు భారతి, విజయమ్మ, సుగుణమ్మ, ఆశీర్వాదమ్మ, పాల్గొన్నారు.

# దయల్ చేయండి సమస్యలుంటే నాదృష్టికి తేండి

## – ప్రజా రవాణా సంస్థ డిఎం రామసుబ్బయ్య

**మడకశిర మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులో రవాణాకు సంబంధించి ఇబ్బందులు దయల్ యువర్ డిఎం ద్వారా దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారం పొందాలని డిపో మేనేజర్ నంద్యాల రామసుబ్బయ్య తెలియజేశారు . సోమవారం సాయంత్రంనాలుగు గంటల నుండి 5 గంటల వరకు గంటపాటు సమస్యల పరిష్కార వేదికను దయల్ యువర్ డిఎం ద్వారా నిర్వహిస్తునట్లు తెలిపారు. యావన్మంది ప్రయాణీకులు . జనులు తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేయు వారు నెల్ నంబరు 9959229975 ఫోన్ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

# కదిరి జట్టు విజయ పరంపర..

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఆర్డీటీ, జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనంత ప్రీమియర్ లీగ్ పోటీలలో కదిరి జట్టు అండర్ 12, అండర్ 15 పోటీలలో గెలుపొందారు. ఆదివారం కదిరిలో జరిగిన అండర్ 15 సూపర్ లీగ్ పోటీలలో మొదట




బ్యాటింగ్ చేసిన కదిరి జట్టు నిర్ణీత 40 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 190 పరుగులు చేశారు. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన ధర్మవరం జట్టు పేస్ బౌలర్ నందకిషోర్ విజరంభించి 8 వికెట్లు తీయడం తో 39 పరుగు లకు ఆలౌట్ అయ్యారు. ఫర్హాన్ 2 వికెట్లు తీశారు. అనంతపురం లో జరిగిన అండర్ 12 పోటీలలో కదిరి జట్టు అనంతపురం జట్టును ఓడించి విజేత కప్ ను కైవసం చేసుకొన్నారు. అనంతపురం జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 110 పరుగులు చేయగా కదిరి జట్టు 7 వికెట్లు కోల్పోయి 19 ఓవర్లలో విజయం అందుకు న్నారు.

# బిల్లుల సత్వరం అందించడానికి కృషి చేద్దాం



అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలో వివిధ దశలలో పక్కా గృహా లు నిర్మించుకున్న నిరు పేదల హౌసింగ్ బిల్లు లను సత్వరమే పరిష్కరించాలని ఆమడగూరు మండల వైఎస్ఆ ర్సిపి పరిశీల కులు డాక్టర్ బొగ్గు సురేష్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలం లోని ఛీ కురే వులపల్లి,సచివాలయంల పరిధిలోని గ్రామా లైన చీకరేవు లపల్లి, శీతిరెడ్డిపల్లి, బలకవారిపల్లి, రెడ్డివారిపల్లి, నల్లగుట్లపల్లి తదితర గ్రామాలలో హౌసింగ్ అధికారులు, ప్రజాప్రతినిదులు తో హౌసింగ్ సమస్య లపై ఇంటింటికి వెళ్లి ఆరా తీశారు. పలు సమస్యలను అక్కడికక్కడే పురస్కారం చేయ డంతో హౌసింగ్ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ రెడ్డి, మండ ల సచివాలయ కన్వీన ర్ జయప్ప, ఉప సర్పంచ్ గంగా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జ్యోతి, వైఎస్ఆర్సిపి నాయకులు ఆదినారాయణ, మురళి, వాలింటర్ సురేష్, ప్రజలు, పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను తీర్చిన సర్పంచ్

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని మేజర్ పంచాయతీలోని కుటాల పల్లి గ్రామంలో తాగునీటి మంచినీటి బోరుబావి మరమ్మ తులకు నోచుకుంది. విషయం తెలుసుకుని గ్రామ సర్పంచ్ రమావ త్ భారటి బాయి ఆధ్వర్యంలో బోరు మోటర్ కి మరమ్మ తులు చేయించి, తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు అందుకు కృతజ్ఞతలు తెలియజే శారు.

# నివాస ప్రాంతాల్లో మౌలిక సమస్యలు తీర్చాలి

## – సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో సిపి ఎం నిర్వహించిన శ్రీ సత్యసాయి జిల్లా పట్టణ నివాస ప్రాంత కార్యకర్తల జిల్లా వర్క్ షాప్ కు ముఖ్య సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్ యాదవ్ హాజర య్యారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మున్సిపా లిటీ, నగర పంచాయ తీలలో పేదలు నివసిం చే ప్రాంతాలలో రోడ్లు, తాగునీరు సౌకర్యాలు కూడా లేవన్నారు. చెత్త పన్ను, నీటి పన్ను పేరుతో ప్రజలపై భారాలు వేసే ప్రభుత్వాలకు కనీస సౌకర్యాలను కల్పించాలనే చిత్తశుద్ధి లేదని విమర్శించారు. పట్టణ నివాస ప్రాంతా ల్లో పేదలు నివసించే కాలనీలకు మౌలిక సౌకర్యాల కోసం డబ్బులు ఖర్చు చేయ దానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. జగనన్న కాలనీల పేరుతో ఏర్పాటు చేస్తున్న నివాస ప్రాంతాల్లో విద్యుత్తు సౌకర్యం, రోడ్డు సౌకర్యం కూడా కల్పించడం లేదన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో తాగునీటి కుళాయి లకు మీటర్లు పెట్టి డబ్బులు వసూలు చేయాలనే దుర్మా ర్గమైన విధానానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయనీ విమర్శిం చారు. నివాస ప్రాంతాలలో ప్రజలు ఎదు ర్కొంటున్న మౌలిక సమస్యలను గుర్తించి పోరాడాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బడా సుబ్బిరెడ్డి, నాయకులు జి.ఎల్. నరసింహులు, జగన్మోహన్, ముస్తాక్, రామ్మోహన్, బాబ్ జాన్, శాంతి బాయ్, గంగాధర్, రమణ, బాబా పాల్గొన్నారు.

# వివాహ శుభ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రి..



రొళ్ల, మేజర్ న్యూస్ : మడకశిర నియోజకవర్గంలోని పలు శుభ వివాహ, నూతన గృహప్రవేశాల వేడుక కార్యక్రమంలో మాజీ మంత్రి నర్సెగౌడ్ తో పాటు వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.మడకశిర మండలం, చందకచర్ల గ్రామం నందు జమ్మనపల్లి శివప్ప కుమారుని వివాహం మడకశిర వీరశైవ కళ్యాణమంటపము నందు అలాగే అమరాపురం మండల కేంద్రంలోని వైయస్సార్సీపి సీనియర్ నాయకులు టి.ఎన్. తిప్పేస్వామి అన్న కూతురు వివాహం, ఇదే టౌన్ నందు టిటిడి కళ్యాణమండపం లో మహేంద్ర గ్రానైట్ యాజమాని నాగభూషణ వారి బంధువుల వివాహం, అలాగే వాలంటీర్ సురేష్ నూతన గృహప్రవేశం తదితర కార్యక్రమాలల్లో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం.వాగేష్ వైఎస్ఆర్సిపి నాయకులు, హరే సముద్రం న్యాయవాది కె.అశ్వర్థ నారాయణ ఐకెపి పిడి శ్రీ నరసయ్య , హల్కూర్ నాగన్న , మాజీ సర్పంచులు వెంకటేశులు , శివశంకర్ , ఎంజారప్ప మండల బూత్ కమిటీ మేనేజర్, లాయర్ హనుమంతరాయుడు మైనారిటీ నాయకులు ఇసాక్ బాషా, బి. నరసింహమూర్తి తదితరులు, పాల్గొన్నారు పాల్గొన్న అతిథులందరికీ పూల మాలలు, దుశాలువాలతో ఘనంగా సన్మానించారు.

# జడ్పీటీసీ సుడిగాలి పర్యటన

**రొళ్ల, మేజర్ న్యూస్:** రొళ్ల మండలం జడ్పీటీసీ అనంతరాజు ఆదివారం సుడిగాలి పర్యటనతో పలు శుభ కార్యక్రమాలకు హాజరయ్యారు. ముందుగా రొళ్ల మండలం చెర్లోపల్లి గ్రామంలో వరుసగా మూర్తి, పాండురంగప్ప, మంజునాథ్ లు వేర్వేరుగా వారి కుటుంబాల్లో ఏర్పాటు చేసిన గృహప్రవేశం వేడుకల్లో పాల్గొన్నారు. అదే గ్రామంలో కాలికి సర్జరి చేయించికుని విశ్రాంతి తీసుకుంటున్న రంగప్ప కుటుంబానికి వెళ్లి పరామర్శించారు. ఆ తరువాత అమరాపురం మండలంలోని అలదపల్లి గ్రామంలోని లోకేష్ వారి కుమార్తె నామకరణంలో పాల్గొన్నారు. పూలమాల శాలువా కప్పి సన్మానంతో స్వాగతం పలుకుతూ అభినందనలు తెలిపారు జడ్పీటీసీ వెంటవైస్సార్సీపీ నాయకులు పీసీ గిరి కాంతారాజు, కొత్త పాళ్యం బొజగౌడ్, టీడీ పల్లి రవి తదితరులు ఉన్నారు.



# దివ్యాంగులకు గ్రూప్ - 2 కోచింగ్ ఇప్పిస్తాం

కదిరి, మేజర్న్యూస్ : దివ్యాంగులకు భోజన సదుపాయాలే కాకుండా డిగ్రీ పూర్తి చేసిన దివ్యాంగులకు గ్రూపు-2 కోచింగ్ను ఇప్పిస్తామని వైసీపీ నాయకులు పవన్కుమార్రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక దివ్యాంగ కమ్యూనిటీ భవనంలో ఖాద్రీ



దివ్యాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి వైసీపీ నాయకులు పవన్కుమార్రెడ్డి, డాక్టర్ రమణయ్యతో పాటు బీసీ ఐక్య సంఘాల వేదిక అధ్యక్షుడు శ్రీరాములు హాజరయ్యారు. విభిన్న ప్రతిభావంతుల జీవనోపాధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు ఆంజి, రామాంజినేయులు, గోపాల్నాయక్, లక్ష్మిదేవి, రామచంద్ర, అనిల్, దాదాపీర్, మంజుల, సావిత్రి, నాగరత్నమ్మ, భాస్కర, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

# యాదవుల ఆత్మీయ సమావేశం



కదిరి, మేజర్న్యూస్ : సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఆదివారం యాదవుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నచ్చు బాలక్రిష్ణ యాదవ్ మాట్లాడుతూ యాదవుల అవశ్యకత, రాజకీయ, విద్యా రంగాలలో ఇతర కులాలను కలుపుకొని అధికారం వైపు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సత్యసాయి జిల్లా కేంద్రంలో యదవ్ భవన్ ఏర్పాటుతో పాటు రానున్న ఏడాదిలో లక్ష మందితో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సత్యసాయి జిల్లాలో 3 ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ స్థానం అన్నిరాజకీయ పార్టీలు కేటాయించాలే ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మినరసప్ప, వేమయ్య యాదవ్, ప్రసాద్ యాదవ్, నరసింహులు యాదవ్, సుధాకర్ యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరుగని పోరాటం..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఏలూరులో జరిగిన యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో అనంతపురం జిల్లా కు చెందిన కోటేశ్వరప్ప ,రాష్ట్ర కార్యదర్శిగా కోటేశ్వరప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దేవేంద్రమ్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కోటేశ్వరప్ప మాట్లాడుతూ రాబోయే కాలంలో నూతన విద్యా విధానం 2020 రద్దు చేయడం కోసం జోవో నెంబర్ 117 రద్దు కోసం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పరిరక్షణ కోసం తల్లిదండ్రులతో ప్రజా సంఘాలతో, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. సిపిఎస్, జిపిఎస్ రద్దు కోసం కూడా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కౌన్సిల్ కు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య,అధ్యక్షలు గోవిందరాజు లు స హాధ్యక్షురాలు సరళ జిల్లా కార్యదర్శి సంజీవులు రఘురామయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు ఈశ్వరయ్య దేవేంద్రమ్మ పాల్గొన్నారు.

# ఖురాన్ పఠనంతో దైవత్వం

## - నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : ఖురాన్ పఠనం తో దైవత్వం లభిస్తుందని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్ లు స్పష్టం చేశారు. నగరంలోని నూరాలి మసీదు కాంపౌండ్ లో ఏర్పాటుచేసిన పవిత్ర గ్రంథం ఖురాన్ కంఠస్థ పోటీల సెమీ ఫైనల్ ను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఫ్తి ముదస్సిర్, మౌలానా అబ్దుల్ అలీం లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ గ్రంథం ఖురాన్ పఠనం ద్వారా అల్లాహ్ సూచించిన సూచనలు దైవ ప్రవక్త అనుసరించిన మార్గాల గురించి అవగాహన కలిగి ఉంటారన్నారు. మానవుల మనుగడకు ఈ గ్రంథం మార్గదర్శకంగా ఉంటుందని దీనిని కంఠస్థ చేయడం ఎంతో శుభ పరిణామమని కొనియాడారు. చిన్నారులు సైతం ఈ పోటీల్లో నిలవడం గర్వకారణమని వారు కొనియాడారు. శాంతియుత మార్గం వైపుకు ఇస్లాం బోధనలు ఉన్నాయని వాటిని ఆచరించేలా ప్రతి ఒక్కరు తమ జీవితాలను మలుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మూడు, నాలుగు సంవత్సరాల వయస్సు గల విద్యార్థులను గ్రూప్ ఏ గా, ఐదు నుంచి 7 సంవత్సరాల వయస్సు గల వారిని గ్రూప్ బీ, 8 నుంచి 10 సంవత్సరాలుగా ఉన్న వారిని గ్రూప్ సి, 11, 12 సంవత్సరాలు వయస్సు గల విద్యార్థులను గ్రూప్ డి గా విభజించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో అనంతపురం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, హిందూపూర్ కు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ చిన్నారులు ఖురాన్ సూరాలను పఠించి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ముఫ్తి ముదస్సిర్, మౌలానా అబ్దుల్ అలీం, మౌలానా షోయబ్ న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో ప్రథమ ద్వితీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారి చేతుల మీదుగా అందించారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన ముగ్గురు విద్యార్థులు యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11వ తేదీన జరిగే ఫైనల్స్ పోటీలలో తలపడతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ వలియుల్లా, మౌలానా షోయబ్ తదితరులు పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# అట్టహాసంగా జనసేన పార్టీ కార్యాలయాలు ఏర్పాటు

**- ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్**

**- పుట్టపర్తి ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్ కు ఘన సన్మానం**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడిసి అమడ గూడూరులో మండల కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ జనసేన పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని.. ఇలాంటి నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ రెండు మండలాల్లో కార్యాలయాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. అనంతరం పత్తి చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, అంకె ఈశ్వర్, తాడిపత్రి ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి, ఐటీ వింగ్ పుట్టపర్తి ఇన్చార్జి విష్ణువర్ధన్, ఓడిసి మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్, ఆమడుగురు మండల అధ్యక్షులు బాలసపల్లి ఆంజనేయులు, ఇతర మండలాల అధ్యక్షులు పూల శివప్రసాద్ పెద్దన్న జయరాం మల్లేష్ పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాముడి అక్షింతలు భక్తజనం చెంతకు..



మడకశిర మేజర్ న్యూస్ : అయోధ్య రామయ్య అక్షింతలను పొంది గౌడనహళ్ళి వాసులు భక్తిపారవశ్యం పరశించి పోయారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం అయోధ్య రామ మందిరం నుండి భక్తులకు మెక్షసిద్ది చేకూరాలని ఆకాంక్షిస్తూ అక్షింతలను చేర్చారు. ఈ సంధర్భంగా గ్రామంలో రామ భజన కీర్తనలను ఆలపిస్తు , ఊరేగింపు చేపట్టి అక్షంతలను ప్రతి ఇంటింటికి వెళ్ళి శ్రీరాముని జెండాలను పంచి పెట్టారు. కార్యక్రమంలో బిజెపి శ్రేణులు , విశ్వహిందూ పరిషత్సభ్యులు పాల్గొన్నారు.

## త్రో బాల్ అసోసియేషన్ జూనియర్స్ బాల, బాలికల ఎంపిక పోటీలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** త్రో బాల్ అసోసియేషన్ అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల న్యూ టౌన్ అనంతపురం లో త్రో బాల్ జూని యర్స్ బాల బాలికల ఎంపికలు జరుగుతాయని అసోసియేషన్ సెక్రటరీ బొగ్గు రవి ఆదివా రం ఒక ప్రకటనలో తెలిపారు.

సెలక్షన్స్ కు రాబోవు క్రీడాకారులు 1-1-2005 తరువాత జన్మించి ఉండవలెనని సెలక్షన్స్ వచ్చే క్రీడాకారులు వారి ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. ఇతర వివరాలకు 8074793673,8978137522 కు సంప్రదించాలని తెలిపారు.

### బాబు క్లారిటీ ఇచ్చారు..

# పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిని నేనే...

## - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి...



**పుట్టపర్తి/ ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు క్లారి టీ ఇచ్చారని పుట్టపర్తి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని నేనేనని మాజీ మంత్రి పల్లె రఘు నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఓబుల దేవర చెరువు మండలంలోని తంగేడు కుంట పంచాయతీ పరిధిలోని మద్దకవారి పల్లిలో వైకాపా నుంచి దాదాపు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు శాసనసభ ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పల్లె రఘునాథరెడ్డి అనే నేను రంగంలో ఉంటానని, ఈ విషయంలో పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తనకు క్లారిటీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. నియోజవర్గంలోని అన్ని మండలాల పరిధిలో ఉన్న వైకాపాతో పాటు ఇతర పార్టీ నేతలు అభద్రతా భావం వీడి తెలుగుదేశం పార్టీలోకి రావాలని, తెలుగుదేశం పార్టీ మహాసముద్రం లాంటిదని, పనిచేసే వారికి పట్టం కడతాది అన్నారు. అధికార వైకాపా నాయకులు తనపై ఇప్పటికి 12 కేసులు నమోదు చేయించారని, పల్లె రఘునాథ్ రెడ్డి కేసులకు భయపడడు అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గాలి వీస్తోందని, ఏ పథకాలు అమలు చేయని జగన్ రెడ్డిని బంగాళాఖాతంలో కలుపుతారు అన్నారు.

# పెనుగొండ ఎమ్మెల్యే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

## - బిజెపి డిమాండ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

ఈ నెల 9వ తేదీ సోమందపల్లిలో ఐక్య క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెనుగొండ ఎమ్మెల్యే పాల్గొని హిందువుల ఉద్దేశించి దేవుణ్ణి ముక్కేవాల్లు నేను బాగుండలా, నా తమ్ముడు బాగుండాల,నా కుటుంబం బాగుండాలని దేవుని కోరుకుంటాం, అదే క్రిస్టియన్ ఐతే సంఘం, సమాజం బాగుండాలని ప్రార్థిస్తారని హిందూ మనోభావాలను దెబ్బ తినే విధంగా వారు మాట్లాడడం జరిగింది దీని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో అనంతపురం నగరం స్థానిక గడియార స్తంభం దగ్గర శంకర్ నారాయణ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప జిల్లా ఇంఛార్జి వేంకటేశ్వర రెడ్డి , సీనియర్ నాయకులు రత్నమయ్య, అల్లాడి రామ చంద్రయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రతి ఒక్కడు హిందువుల దేవుళ్ళను, హిందువులు పైన అనుచిత వ్యాఖ్యలను చేయడం సర్వసాధారణమైపోయింది, హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడితే మిగతా వర్గాలలో ఓట్లు పొందచ్చని అవకాశమొచ్చినప్పుడల్లా హిందూ సమాజాన్ని హిందూ దేవుళ్ళని హేళన చేస్తూ మాట్లాడుతున్నారు ఇది సరైన విధానం కాదని,భారతీయ జనతా పార్టీ ఏ ఒక్క మతానికి వ్యతిరేకం కాదన్నారు. వైఎస్ఆర్ పార్టీ నాయకులు జగన్మోహన్ రెడ్డి మెప్పుకోసం హిందువులను టార్గెట్ చేస్తూ వారి వ్యవహార శైలి ఉంటుందని, ఇకనుంచి అయినా మతాల మధ్య చిచ్చుపెట్టే కార్యక్రమం కాకుండా అభివృద్ధి పైన శ్రద్ధ పెట్టాలని తక్షణమే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోనంకి శ్రీధర్, అశోక్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గొంది అశోక్, మల్లీశ్వరి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రశేఖర్, శ్రీనివాసులు, సదా శివారెడ్డి, పెద్దన్న, జయలక్ష్మి, మండల అధ్యక్షులు గౌడ్ ,అయ్యన్న, ఈశ్వర్, నాగరాజు, వెంకటేష్, గోవర్ధన, నాగరాజు, సాయినాథ్ రెడ్డి, గణేష్,మల్లోబులు, రాజారెడ్డి, గోవిందురాజులు, సత్యనారాయణ, రామ్మూర్తి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఏఐకేఎస్ గోడ పత్రికలు విడుదల

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కర్నూల్ నగరంలో ఈనెల 15 ,16 ,17 తేదీలలో నిర్వహించే ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల గోడపత్రికలను ఆదివారం గణనాయక భవన్ లో రైతు సంఘం నాయకులు ఆవిష్కరించారు. మహా సభల సందర్భంగా 15వ తేదీన రైతుల మహా ప్రదర్శన



బహిరంగ సభ జరగనుందని, ఈ బహిరంగ సభకు ఎఐకెఎస్ జాతీయ అధ్యక్షులు అశోక్ దావలె ప్రధాన కార్యదర్శి విజూ కృష్టన్ కర్నూలు మాజీ ఎమ్మెల్యే గఫూర్, జాతీయ ఉపాధ్యక్షులు టి సాగర్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి కృష్ణయ్య కే ప్రభాకర్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి ,పండ్లతోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి మాట్లాడుతూ ఈ మహాసభలకు రైతులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ జిల్లా నాయకులు రామిరెడ్డి రైతుసంఘం నాయకులు బన్నూరప్ప, శ్రీనివాసులు, పుల్లన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎపివిబిఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా నాగార్జున

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘానికి చెందిన యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా నల్లపోతుల నాగార్జునను నియమించినట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయ డాక్టరు విక్రంనాయుడు తెలిపారు. శనివారం నియామక ఉత్తర్వులను నాగార్జునకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపివిబిఎస్ యూత్ వింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించామని, ఆయన మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం



చేయాలని కోరారు. సమాజ ఐక్యత, అభివృద్ధి, సాధికారత అనే లక్ష్యం కోసం పోరాడాలని అన్నారు. ఎపి విబిఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులయిన నల్లపోతులు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం తమపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని అన్నారు. రాష్ట్ర నాయకుల సూచనల మేరకు సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సంఘాలను ఏర్పాటు చేసి సమాజ ఐక్యత, అభివృద్ధి, సాధికారత అనే లక్ష్యం కోసం పోరాడుతానని తెలిపారు. బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు ఉద్యమాలను చేపడతామన్నారు.

## కనకదాస జయంత్యోత్సవానికి తరలిరండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 26న మదనపల్లి లోని రామ్ తులసి కళ్యాణ మండపంలో నిర్వహించనున్న భక్త కనకదాస 536వ జయంతి



ఉత్సవము, కురబ సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశానికి జిల్లా వ్యాప్తంగా కురుబలు తరలివచ్చి జయప్రదం చేయాలని కురువ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వశీకేరి లింగమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జడ్పీ కార్యాలయ ఆవరణంలో జయంతోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిథులుగా కర్ణాటక , ఆంధ్ర ప్రదేశ్ నుంచి మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు, ఇండియా ఇంటర్నేషనల్ జాతీయ నాయకులు, రాష్ట్ర కుల పెద్దలు , రాష్ట్ర కుల సంఘం నాయకులు అందరూ పాల్గొంటున్నారు. కనకదాస జయంతి, రాష్ట్ర కురువ సంఘం డిమాండ్స్ తిరుపతిలో ఒక ఏకరా స్థలం కేటాయించాలన్నారు. కనక భవనం నిర్మాణమునకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి చిరుత విఠల్ గౌడ్ , కార్యదర్శి భ్యాల్ల నాగేంద్ర , కార్యదర్శి వశికేరి శివ, ఈసీ నెంబర్ జగదీష్ , రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి దండు కేశవ , ఉపాధ్యక్షుడు బండి కాశి విశ్వనాద్ , రాగే గోపాల్ , కప్పల జమదగ్ని , మద్దెల బాబు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కోరుతూ ఉపాధ్యాయుడి ఆత్మహత్యాయత్నం దారుణం..

### – ఏపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు చేయాలని, 1 వ తారీకునే జీతాలు చెల్లించాలని అనంతపురం జిల్లా, పాల్తూరు పాఠశాలలో లో విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు బోయ మల్లేశప్ప ఆత్మహత్యాయత్నం చేయడం చాలా దారుణమైన సంఘటన అని, దీనికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన వారం లోపు సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్దరణ చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చి ప్రస్తుతం గ్యారెంటీడ్ పెన్షన్ ను అమలు చేయడం ఉద్యోగులను మోసం చేయడమే అని విమర్శించారు. ఉపాధ్యాయుడు బోయ మల్లేశప్ప జీతాలు 1 వ తేదీ న రాకపోవడం, సీపీఎస్ రద్దు చేయకపోవడం వల్ల ఎంతో మానసిక వేదనకు గురికావడం వల్లనే 5 పేజీలు ఉత్తరం రాసి ఆత్మహత్యయత్నం చేసుకున్నారని అన్నారు. ఈ ఘటన పై ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

## యాదవులను గుర్తించిన పార్టీకే మా సంపూర్ణ మద్దతు..

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పుట్టపర్తి శిల్పారామంలో యాదవ్ సంఘం నేతల సమావేశం నిర్వహించారు. ఉమ్మడి అనంత జిల్లాలో దాదాపు 5లక్షల యాదవ్ ల ఓటు బ్యాంకు ఉందన్నారు. జిల్లాలోని యాదవులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో యాదవ్ కులస్తులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని యాదవ్ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప యాదవ్ డిమాండ్ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలోని శిల్పారామం నందు యాదవ్ సంఘం నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసప్ప మాట్లాడుతూ పుట్టపర్తిలోని సర్వే నంబర్ 22 నందు బోడిగుట్టలో ఉన్న భూమిని గతంలో మా యాదవుల ఆధీనంలో ఉంటూ యాదవ్ కులస్తులే సాగు చేసుకుంటూ జీవిస్తుండే వారనీ తెలిపారు. కానీ అది ఇప్పుడు ప్రభుత్వం ఆధీనంలో ఉందన్నారు. కావున నూతన జిల్లా కేంద్రంలో మా యాదవ్ సంఘానికి సంబంధించి కమ్యూనిటీ హాలు , మా కులదైవం శ్రీకృష్ణుని దేవాలయానికి ఆ



భూమిని కేటాయించాలని జిల్లా యాదవ సంఘం తరపున ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా ఉమ్మడి అనంతపురం శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా దాదాపు 5 లక్షల మంది యాదవ్ కులస్తుల ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. పార్లమెంటు మరియు శాసనసభ నియోజకవర్గాలలోని అభ్యర్థుల జయాపజయాలను యాదవ్ కులస్తుల ఓట్లు ప్రభావితం చేస్తాయన్నారు. కావున ఉమ్మడి అనంతపురం జిల్లాలో యాదవ్ లకు ఒక ఎంపీ 4 ఎమ్మెల్యే స్థానాల టికెట్లను ఏ పార్టీ అయితే గుర్తించి ఇస్తుందో ఆ పార్టీకే వారి సంపూర్ణ మద్దతు తెలుపుతామన్నారు. లేనిపక్షంలో యాదవ్ కులస్తుల సత్తా ఏమిటో చూపుతామని హెచ్చరించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం యాదవ్ లకు తగిన ప్రాధాన్యత కల్పించలేదన్న నిరాశ యాదవ్ కులస్తు ల్లో నెలకొన్నదని, కావున వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఉమ్మడి అనంత జిల్లాలో ఒక ఎంపీ 4 ఎమ్మెల్యే స్థానాలు కేటాయించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం జనరల్ సెక్రెటరీ దయ్యాల ఉమాపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలాంజనేయ యాదవ్, నాయకులు వరప్రసాద్, గంగాధర్, నారాయణ స్వామి, నరసింహా, కృష్ణమూర్తి , సుధాకర్ శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ , రాజశేఖర్ ,సురేంద్ర, కొండయ్య, కిరణ్, రమేష్ సాయి ప్రసాద్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధా శ్రమంలో ఆదివారం పట్టణానికి చెంది న ఆర్ఎంపీ డాక్టర్ బాబా కలందర్ ( బాబ్జాన్ ) పుట్టినరోజు వేడుకలు వృద్ధుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనం తరం అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా బాబ్ జాన్, కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మారు మూల ప్రాంతమైన మండలంలో వృద్ధాశ్ర మం ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. వృద్ధాశ్రమ అధ్యక్షురా లు అరుణజ్యోతి వృద్ధులకు సేవ చేస్తున్న తీరు చూస్తే ఎంతో గర్వకారణంగా ఉందని వారు తెలిపా రు. ఆశ్రమ నిర్వాహకు రాలు అరుణ జ్యోతి చేస్తున్న సేవలు అమో ఘమని వారు ప్రశంసించారు. భవిష్యత్తులో వృద్ధాశ్రమానికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వహకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న బాబ్ జాన్ గతంలో కూడా వృద్ధుల సంక్షేమం, శ్రేయస్సు దృష్ట్యా,పాడి ఆవును ఆశ్రమానికి



అందించారని ఆమె గుర్తు చేశారు. దాంతో ఆశ్రమం లోని వృద్ధులు కడుపునిండా పాలు తాగుతున్నారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకో వాలని అరుణ జ్యోతి ఆకాంక్షించారు. వృద్ధాశ్రమానికి సహా య సహకారాలు అందించిన బాబ్ జాన్ కుటుంబ సభ్యులకు ఆశ్రమ నిర్వాహకు రాలు అరుణ జ్యోతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కుటుంబ సభ్యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన తెహరికె పైజానే ఉమర్ ఫారుక్

### – 14 వ వార్షిక సున్ని ఇజ్ తెమా

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : స్థానిక జూనియర్ కాలేజీ గ్రౌండ్స్, న్యూ టౌన్ అనంతపురము నందు లితెహారిక్ ఫైజానే ఉమర్ ఫారుక్లి వారు నిర్వహించిన 14 వ వార్షిక లిసున్ని ఇజ్ తెమాలి మధ్యాహ్నాం 2 రెండు గంటల నుంచి ప్రారంభించారు. ఈ ఇజ్ తెమాలో ప్రసంగించడానికి భూసావల్ నుండి వచ్చిన లిసయ్యద్ అబ్దుల్ హబీబ్ సాహెబ్,లి గారు తల్లితండ్రుల గురించి ఖురాన్ లో వారి పట్ల సద్భావం తో మలుసుకోవాలని వారిని “ లిఉఫ్లి “ అని కూడా విసుక్కోకండి, కసురుకుంటూ విదిలించి మాట్లాడకండి. దయార్ధ హృదయంతో వినయంతో వారి ముందు తలవంచి ఉండండి అని వారు ప్రసంగించారు కర్ణాటక నుంచి లినాసిర్ రజాఖాన్లి ప్రసంగిస్తూ ప్రస్తుతం యువత సినిమాలు మరియు వెబ్ సిరీస్ ద్వారా చాలా చాలా పెడదారి పడుతున్నారని వారిని తల్లిదండ్రులు దండించి అయినా వారిని సత్ మార్గం తేవాలని ఉపొద్గారించారు మరియు తెహారీక్ అధ్యక్షులు లిహాసన్ రాజా ఖాద్రీలి ప్రసంగిస్తూ స్త్రీలు ప్రస్తుత నడవడికల గురించి మరియు వారి బాధ్యతలు గురించి వివరించారు. లితౌషిఫ్ రజాలి వారి ప్రసంగంలో ఉమర్ ఫరూక్ రదిఅల్లాహుతాలా అన్హు యొక్క జీవిత విశేషాలు మరియు ప్రస్తుత పాలస్తీన దుర్దిష్టి గురించి వివరించారు. ఈ సంవత్సరం ప్రత్యకంగా ఏర్పాటుచేసిన ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి మరియు సాహాబాల పవిత్ర కేశాలు మరియు వారు ధరించిన దుస్తులు ప్రజల సందర్శించి వారి కృపను పొందినారు. ప్రముఖ న్యూరో ఫిజీషియన్ కృష్ణ కాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ను ప్రజలు ఉపయోగించుకున్నారు లి మరియు మధ్యాహ్నాం, రాత్రి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం ను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ తెహారీక్ అధ్యక్షులు లిహాజరత్ హసన్ రజాఖాద్రీలి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యాక్రమములో మస్జీద్ ముతవల్లి ఫరీదుద్దీన్, సెక్రటరి పర్వీష్, ట్రెజరర్ షబ్బీర్ అహమ్మద్, హాబీబ్, డాక్టర్. షఫీ,ఆరీఫ్, అబ్దుల్ సమీ, చాంద్ బాషా, మహబూబ్ భాష, హుస్సేన్ మరియు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండలపరిధి లోని శిరివరం గ్రామ శివార్లలో ఉన్న ఓబుళాపురం చెరువు వద్ద ఎన్నో రోజులుగా పెద్ద ఎత్తున జరుగుతున్న జూదాల స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 21 మంది జూదరులను అదుపులోకి తీసుకుని రూ.3లక్షలు నగదుతో పాటు 20 సెల్ ఫోన్లు, 25 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఆదివారం ఉదయం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు హిందూపురం డియస్పీ కంజక్షన్,రూరల్ సిఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఎస్.ఐ.గోపి తో పాటు వారి సిబ్బంది వారికి రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా లేపాక్షి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రూరల్ సిఐ మాట్లాడుతు గత కొంత కాలంగా లేపాక్షి, హిందూపురం మండలాలు,కర్ణాటక రాష్ట్రంకు చెందిన బాగేపల్లి,గౌరిబిదనూరు, చిత్రదుర్గ,తుంకురు తదితర ప్రాంతాల నుంచి భారీగా జూదాలు ఆడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే 28 మంది జూదరులు జూదం ఆడుతుండగా అందులో 7 మంది పరారీ అయ్యారని ఆయన తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట స్థావరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, కేసు నమోదు చేసుకుని జూదరులను కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు.

## పట్టణ ప్రాంతాల్లో జాతీయ ఉపాధి హామీ పనులు కల్పించాలి : సిపిఎం

అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :
జిల్లాలో కరువు తీవ్రంగా ఉన్నందున పట్టణ ప్రాంతాల్లో జాతీయ ఉపాధి హామీ పనులు పెట్టాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు సహాయ చర్యలు చేపట్లేదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్ విమర్శించారు పట్టణాల్లో నివసిస్తున్న పేదలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పిల్లల చదువులు ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయని ప్రభుత్వం జోక్యం చేసుకుని పనులు కల్పించలేక పోతే పట్టణ ప్రాంతాల నుంచి వలసలు పెరుగుతాయని తెలిపారు. హమాలి, ఆటో, భవన నిర్మాణం, ఇంటి పనుల లాంటి రంగాలలో వేలాది పేద కుటుంబాలు జీవిస్తున్నాయని వీరి జీవితాలను ప్రభుత్వ విధానాలు, కరువు పరిస్థితులు తీవ్రంగా దెబ్బతీస్తున్నాయన్నారు. అసంఘటిత రంగాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని తెలిపారు. నిర్మాణరంగంలో కాంట్రాక్టర్లు బయట ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులను తెచ్చుకొని స్థానికులకు పనులు లేకుండా చేస్తున్నారు. మురికివాడల్లో నివసించే పేదలు కనీస అవసరాలకు కూడా అప్పులపై ఆధారపడాల్సి వస్తుందని ఈ పరిస్థితుల్లో పేదలని ఆదుకునేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. కేరళ, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనులు అమలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం అలాంటి చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు.

## సున్ని ఇజితేమాలో పాల్గొన్న నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం..

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన తహరిక ఫైజాన్ ఉమర్ ఫరూక్ 14వ వార్షిక సున్ని ఇజ్ తిమ లో నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం, కార్పొరేటర్లు సైఫుల్ల బెగ్, రహంతుల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రత్యేక ప్రార్థన కోసం ముస్లింల ఇజ్ తేమా ను నిర్వహించడం గర్వ కారణమని కొనియాడారు. ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక ఏర్పాట్లతో దీనిని అత్యంత వైభవంగా నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు పాల్గొని అనంతరం ప్రవక్త కేశఖండన ను వీక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు హాజరైన ముస్లింలకు అన్న ప్రసాదాన్ని వడ్డించి ప్రత్యేక ప్రార్థనలతో ముగించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.



# పేదల న్యాయవాది కిష్టప్ప సేవలు అమోఘం

**- పేదల పక్షాన ఆయన పోరాటం ప్రత్యేకం**

**- జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** పేదల న్యాయవాది పేదలకు సేవలు అందించిన న్యాయవాది కిష్టప్ప సమాజంలో ప్రత్యేక స్థానంలో నిలుస్తారని జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ఆకాంక్షించారు. నగరంలోని వాల్మీకి ఫంక్షన్ హాల్ లో ఆదివారం న్యాయ సేవ రత్న పురస్కారాన్ని అందుకున్న న్యాయవాది కిష్టప్పను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా నుంచి అనంతపురం జిల్లా జడ్జిగా తనకంటూ జిల్లాలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ఘనత ఆయనదని కొనియాడారు. పేదలకు అండగా నిలవడంలో ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. ప్రస్తుత సమాజంలో న్యాయవాదులు అంటే కిష్టప్ప పేరు ప్రథమ స్థానంలో నిలుస్తుందని ఆయన సేవలు యావత్ రాష్ట్రానికే గుర్తింపును తెచ్చాయని తెలిపారు. ఆయన చేసిన సేవలను గుర్తించి ఢిల్లీలో న్యాయ సేవ రత్న పురస్కారాన్ని అందించి సత్కరించడం జిల్లాకే గర్వకారణమని తెలిపారు. ఆయన బీసీ కమిషన్ మెంబర్గా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ప్రత్యేక గౌరవాన్ని కల్పించిందని తెలిపారు.



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే ఆయనను బీసీ అధ్యయన కమిటీ సభ్యునిగా, మ్యానిఫెస్టో రూపొందించడంలో కీలక బాధ్యతలను ఆయనకు అప్పగించారని తెలిపారు. న్యాయవాది నుంచి న్యాయమూర్తిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ఎన్నో సేవా కార్యక్రమాలను రూపొందించి అమలు చేశారని తెలిపారు. ఆయన సేవలు సమాజంలోని ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అని కొనియాడారు. బీసీ కమిషన్ మెంబర్గా రాష్ట్రంలో ఒక స్థాయిని చేరుకున్న మహోన్నత వ్యక్తి అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను పేదల మనిషిని పేదల కోసం పరితపించే న్యాయవాదిగా తన స్థానాన్ని పేదల గుండెల్లో పదిలంగా నిలుపుకున్నానని తెలిపారు. తాను చేసిన సేవలకు గుర్తింపుగా ఢిల్లీ స్థాయిలో న్యాయ సేవా రత్నా పురస్కారం తగ్గడం ప్రతి పేదవాడి ఆకాంక్ష అని తెలియజేశారు. తను ఎప్పుడు పేదల పక్షాన నిలబడి న్యాయం కోసం పోరాడానని అదే తన ప్రధాన కర్తవ్యం అని తెలియజేశారు. ఈ సందర్భంగా పేదల న్యాయవాదికిష్టప్ప అనే పుస్తకాన్ని విడుదల చేశారు. న్యాయవాది వృత్తి నుంచి న్యాయమూర్తిగా ఎదిగి పేదల గుండెల్లో స్థానాన్ని నిలుపుకున్న కిష్టప్ప పై ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించడం ఎంతో గర్వకారణమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలకొండ ఆంజనేయులు, విశ్వనాథ్, పుల్లారెడ్డి, రామదాసప్ప నాయుడు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**నల్లచెరువుమేజర్ న్యూస్ :**
నల్లచెరువు మండలానికి చెందిన ఎం.అగ్రహారంకు చెందిన సానెధనుంజయ రెడ్డి2లక్షలు.బాలేపల్లితాండాకు చెందిన శాంతమ్మ కు65వెలు రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కదిరి శాషనసభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డి చేతులు మీదుగా లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో యువనాయకులు సానేహరీ నాథ్ రెడ్డి.మహేశ్వర్ రెడ్డి.చెవిటి విశ్వనాథ్ రెడ్డి. బాలేపల్లితండా సర్పంచ్ హైటెక్ రమణ. తదితరులు పాల్గొన్నారు.



## సీఎం మోసం వల్లే ఉపాధ్యాయుడు మల్లేష్ ఆత్మహత్యాయత్నం

**జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి**

**భవాని రవికుమార్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా పెన్నాహొబిలంలో టీచర్ గా పని చేస్తున్న మల్లేష్ సీఎం జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన వల్ల ఆత్మహత్య యత్నానికి పాల్పడడం ఆవేదనకు గురి చేసిందని జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. తాను అధికారంలోకి వస్తే వారంలోపు సిపిఎస్ రద్దు చేస్తానని నమ్మబలికి నాలుగున్నర సంవత్సరాలు గడిచిన రద్దు చేయకపోవడమే కాకుండా వేతనాలు సైతం సక్రమంగా ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురైన మల్లేష్ విషపు గుళికలు మింగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారన్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా టీచర్ మల్లేష్ కు ఏదైనా జరిగితే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు జనసేన ఎప్పుడు అండగా నిలుస్తుందని వారికి న్యాయం జరగకపోతే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన ఉద్యమిస్తుందని భవాని రవికుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.